నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

నగరనిజం
www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 342 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 1 శనివారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# వరంగల్ మామునూర్ ఎయిర్‌పోర్టు అభివృద్ధికి కేంద్ర అనుమతి




వరంగల్,హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నగరనిజం): వరంగల్ జిల్లాలోని మామునూర్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ మేరకు కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్‌కుమార్ ఝా, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) చైర్మన్ విపిన్ కుమార్‌కు లేఖ ద్వారా సమాచారం అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో పలుమార్లు చర్చలు జరిపి ప్రాజెక్టును పట్టాలకు ఎక్కించడంతోనే అనుమతులు వచ్చాయని అధికారులు తెలిపారు. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎన్‌వోసీని రాష్ట్ర ప్రభుత్వం, జీఎంఆర్ సంస్థతో చర్చలు జరిపి క్లియర్ చేయించగా, హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (హెచ్‌ఏఐఎల్) తన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం ఏర్పాటు చేసి, 150 కి.మీ. నిబంధనను సవరిస్తూ ఎన్‌వోసీ ఇచ్చింది. ఇప్పుడు ఈ ఎన్‌వోసీని కేంద్రం అధికారికంగా ఆమోదించింది.

## మామునూర్ విమానాశ్రయం చరిత్ర

1930లోనే నిజాం కాలంలో మామునూర్ ఎయిర్‌పోర్టు స్థాపించబడింది. దక్షిణ ఆసియాలో అతిపెద్ద విమానాశ్రయంగా పేరుగాంచింది. 1981 వరకు 51 ఏళ్లపాటు విమాన రాకపోకలు కొనసాగాయి. 1970-77 కాలంలో వాయుదూత్ విమానాలు నడిచాయి. ఇండో-చైనా యుద్ధం సమయంలో భద్రతా దృష్ట్యా పొడవాటి హ్యాంగర్‌ను నిర్మించారు. కానీ 33 సంవత్సరాల క్రితం ఇది మూతపడింది.

## ప్రాజెక్ట్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం

విమానాశ్రయం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 253 ఎకరాల అదనపు భూమిని ఏఏఐకి అప్పగించేందుకు రూ.205 కోట్లను విడుదల చేసింది. మామునూర్ ఎయిర్‌పోర్టును కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం తరహాలో అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణ పూర్తయిన వెంటనే కేంద్రం నిర్మాణాన్ని చేపడుతుంది.

## హెచ్‌ఏఐఎల్ ఒప్పందం వల్ల ఆలస్యం

హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం నిర్మాణానికి కేంద్రం, హెచ్‌ఏఐఎల్ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం 150 కి.మీ. పరిధిలో కొత్త విమానాశ్రయానికి అనుమతి ఇవ్వకూడదు అనే నిబంధన ఉంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విజ్ఞప్తి చేయడంతో ఈ నిబంధనను సవరించి మామునూర్ అభివృద్ధికి అనుమతి మంజూరైంది.

## కేంద్ర మంత్రుల ప్రశంసలు

ప్రధాని నరేంద్ర మోదీ వల్లే మామునూర్ ఎయిర్‌పోర్టు కల సాకారమైందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ట్వీట్ చేశారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం వల్ల తెలంగాణ అభివృద్ధి చెందుతుందని, ప్రాంతీయ అనుసంధానానికి ఇదొక కీలక ముందడుగని బండి సంజయ్ ట్వీట్ చేశారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం పూర్తయిన తరువాత ఏ-320 రకం విమానాలు రాకపోకలు సాగిస్తాయని ఏఏఐ అధికారులు తెలిపారు.

## స్థానిక ప్రజల ఆనందం

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు ఈ ప్రకటనపై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వాల మధ్య సమన్వయంతో ఈ ప్రాజెక్టు త్వరలోనే పూర్తి కావాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# తెలంగాణను వైద్య రంగంలో ప్రపంచ హబ్‌గా మారుస్తున్న ప్రభుత్వం



హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నగరనిజం): తెలంగాణ రాష్ట్రాన్ని వైద్య సేవలలో ప్రపంచస్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రపంచంలోని ఎవరికి అవసరమైన వైద్య సహాయం అందించేందుకు సమగ్ర హెల్త్ టూరిజం పాలసీని త్వరలో అమలులోకి తేవనున్నట్లు ప్రకటించారు.పద్మ విభూషణ్ అవార్డు పొందిన సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఏఐజీ హాస్పిటల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ డి. నాగేశ్వరరెడ్డిని ముఖ్యమంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విమానాశ్రయానికి సమీపంలో 1000 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో హెల్త్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని సంకల్పించామని చెప్పారు. ఇందులో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.ఫార్మా రంగంలో తెలంగాణ కీలక భూమిక పోషిస్తోందని, ప్రపంచ వ్యాప్తంగా 35% బల్క్ డ్రగ్ ఇక్కడి నుంచి ఉత్పత్తి అవుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. కోవిడ్ విపత్తు సమయంలో ప్రపంచానికి అత్యధికంగా వ్యాక్సిన్ సరఫరా చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా ఎవరైనా తెలంగాణలో మెరుగైన వైద్య సేవలు పొందే విధంగా ప్రభుత్వం నూతన పాలసీ రూపొందించనున్నట్లు వెల్లడించారు. దీనికి డాక్టర్ నాగేశ్వరరెడ్డి సహకారం అవసరమని అభిప్రాయపడ్డారు.ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ కార్డు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఒక వ్యక్తి హాస్పిటల్‌కి వెళ్లినప్పుడు అతని వైద్య చరిత్రను డిజిటల్ హెల్త్ కార్డు ద్వారా తెలుసుకునే విధంగా వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.హైదరాబాద్‌ను మెడికల్ హబ్‌గా మార్చే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుండి హైదరాబాద్‌కు నేరుగా విమాన సర్వీసులను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. అంతేగాక, విదేశాల నుండి వచ్చే రోగుల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసే అంశంపై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు.పేదలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఆరోగ్యశ్రీ పథకాన్ని తమ ప్రభుత్వం మరింత విస్తరించిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిధిని పది లక్షల రూపాయలకు పెంచడంతో పాటు, గత ఏడాది కాలంలో సీఎంఆర్ఎఫ్ కింద 900 కోట్ల రూపాయల సహాయం అందించినట్లు వివరించారు.నాలుగు దశాబ్దాలుగా డాక్టర్ నాగేశ్వరరెడ్డి ప్రజలకు విశేషమైన వైద్య సేవలు అందిస్తున్నారని, ఆయనకు భారతరత్న అవార్డు రావడానికి ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, శాసనసభ్యులు గడ్డం వివేక్, డాక్టర్ పీఎస్ రెడ్డి, డాక్టర్ విష్ణు రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



# డిఫెన్స్ రంగంలో హైదరాబాద్ కీలకం

### ఒకప్పుడు నేనూ సైన్స్ అధ్యాపకుడినే.. యువత శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలి.. కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి.. విద్యార్థులకు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నగరనిజం): భారత రక్షణ రంగంలో హైదరాబాద్ కీల క పాత్ర పోషిస్తున్నదని రక్షణశాఖ మంత్రి రా జ్‌నాథ్‌సింగ్ కొనియాడారు. జాతీయ సైన్స్ ది నోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో డీఆర్డీవో, ఏరో నాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా, కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్స్‌లెన్స్ సంయుక్తంగా నిర్వహించిన 'విజ్ఞాన్ వైభవ్' ప్రదర్శ నను సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు.అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడు తూ.. కేంద్ర రక్షణశాఖ మంత్రి గా దేశానికి సేవలందించడం తనకెంతో ఆనందాన్నిస్తుందన్నా రు. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తున్నదన్నా రు. ఇంకా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్‌లో ముందుకు అడుగు లు వేయాల్సి ఉందన్నారు.నోబెల్ గ్రహీత సర్ సీవీ రామన్ ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్'ను కనుగొన్నారని, ఆయన గౌరవార్థం ఏటా జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని గుర్తుచేశారు. వ్యవసాయంతో పా టు అన్ని రంగాల్లోనూ సైన్స్ ముఖ్యపాత్ర పోషిస్తోందన్నారు. సైన్స్‌తో ఒనగూరే ప్రయోజనాలను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు.మానవ పరిణామ క్రమంతో పాటు సైన్స్ అభివృద్ధిపై అధ్యయనం చేయాలని సూచించారు. దేశ ప్రగతిలో విద్యార్థులదే కీలకపాత్ర అని, అందుకు అనుగుణంగా కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, రక్షణ రంగంలోనూ అనేక మార్పులు వస్తున్నాయని ఆయన వెల్లడించారు.తాను కూడా సైన్స్ విద్యార్థినే అని, యవ్వనంలో సైన్స్ అధ్యాపకుడిగా విద్యార్థులకు పాఠాలు బోధించానని గుర్తుచేసుకున్నారు. యువత శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని దేశానికి సేవలు అందించాలన్నారు. యూపీఐ లావాదేవీల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని, ఇప్పటివరకు యూపీఐ ద్వారా



ఏకంగా 171 బిలియన్ల లావాదేవీలు జరిగాయని, వీటి విలువ రూ.2.45 లక్షల కోట్లు అన్నారు.

## దేశ రక్షణలో హైదరాబాద్, బెంగళూరు నగరాలు కీలకం: సీఎం రేవంత్‌రెడ్డి

దేశానికి సాతంత్ర్యానికి రావడానికి ముందు నుంచే హైదరాబాద్‌లో బీడీఎల్, హెచ్‌ఏఎల్, మిథాని, డీఆర్డీవో వంటి అనేక సంస్థలు కీలకంగా పనిచేశాయని, దేశ రక్షణ రంగంలో హైదరాబాద్, బెంగళూరు నగరాలది ముఖ్య పాత్ర అని కొనియాడారు. అందుకే ఈ రెండు నగరాలను డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటించాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కోరారు.తద్వారా నగరానికి రాకెట్ తయారీ సహా 'స్కై రూట్' వంటి స్టార్టప్‌లు వస్తాయన్నారు. నేటి విద్యార్థులపై దేశాన్ని రక్షించుకోవా ల్సిన బాధ్యత ఉందని, ప్రతిఒక్కరూ ఈ ప్రదర్శనను తిలకించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ లో చదివిన విద్యార్థులు కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వెళుతున్నారని, అలాంటిఉద్దేశం ఉన్నవారిలో దేశభక్తి నింపేందుకు ప్రద ర్శన ఎంతో ఉపకరిస్తుందన్నారు.

# జాతీయ విజ్ఞనశాస్త్ర దినోత్సవం ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపిన ప్రధానమంత్రి



జాతీయ విజ్ఞనశాస్త్ర దినోత్సవం. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందరికీ అభినందనలు తెలిపారు. ఆయన ఎక్స్‌లో ఒక సందేశాన్ని పొందుపరుస్తూ, అందులో:"జాతీయ విజ్ఞనశాస్త్ర దినోత్సవం సందర్భంగా విజ్ఞనశాస్త్రం విషయంలో మక్కువను కలిగి ఉన్న వారందరికీ, ముఖ్యంగా మన యువ ఆవిష్కర్తలకు ఇవే అభినందనలు. రండి, సైన్సుకూ, నవకల్పనలకూ మరింత మంది ఆదరణ లభించేటట్లుగాను, సైన్సును 'వికసిత్ భారత్'ను సాధించడానికి వినియోగించుకొనేందుకుగాను మనం కృషిచేద్దాం.'మన్ కీ బాత్' ('మనసులో మాట') కార్యక్రమ పరంపరలో భాగంగా ఈ నెల నిర్వహించిన ఎపిసోడ్‌లో 'వన్ డే యాజ్ ఎ సైంటిస్ట్'ను గురించి నేను ప్రస్తావించాను.. యువతీయువకులు వీలు చేసుకొని, ఒక రోజున విజ్ఞనశాస్త్రానికి సంబంధించిన ఏదైనా ఒక కార్యకలాపాన్ని చేపట్టాలన్నది దీని ఉద్దేశం" అని పేర్కొన్నారు.

# శ్రీ చైతన్య హైస్కూల్‌లో "విజ్ఞాన ప్రదర్శన"







**• భవిష్యత్‌లో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదుగుతారు-ఏ.జీ.ఎం. టి. సతీష్**

**• విద్యార్థులు చదువుతో పాటు తమ అంతర్లీన ప్రతిభ సైన్స్ విద్యార్థులు అభివృద్ధికి తోడ్పడుతుంది-ప్రిన్సిపాల్ శ్రీనివాస్**

వనస్థలిపురం , ఫిబ్రవరి 28,(నగరనిజం) : సివి రామన్ జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు సందర్భంగా వనస్థలిపురం శాఖ శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ ఎక్స్‌పో (విజ్ఞాన ప్రదర్శన) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏ.జీ.ఎం. టి. సతీష్, డాక్టర్ విలియం,ఆర్. ఐ. వెంకట్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ జితేందర్, ప్రైమరీ అకాడమిక్ కోఆర్డినేటర్ కామేశ్వరి, ప్రీ-ప్రైమరీ అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రీతి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్ ఎక్స్‌పోను ప్రారంభించారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ వివిధ శాస్త్ర సంబంధిత ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రయోగాలు, ఆవిష్కరణలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ముఖ్య అతిథులు విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఏ.జీ.ఎం. టి. సతీష్ విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ... సి.వి. రామన్ భారత విజ్ఞాన ప్రపంచంలో ధృవతారగా నిలిచారని, ఆయన చేసిన పరిశోధనలు ప్రపంచ స్థాయిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించాయని అన్నారు. విద్యార్థులు భవిష్యత్‌లో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని అభిప్రాయపడ్డారు. శ్రీ చైతన్య విద్యా సంస్థ విద్యార్థులను సమర్థవంతంగా తీర్చిదిద్దుతున్నట్లు కొనియాడారు. విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు వారి మేధో సంపత్తిని, సృజనాత్మకతను ప్రతిబింబించాయిని ఏ.జీ.ఎం. టి. సతీష్ అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆధునిక ప్రపంచంలో విజ్ఞానం లేనిదే జీవితం అసాధ్యమని, సి.వి. రామన్ తొలి భారతీయుడిగా భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి సాధించడం మనకు గర్వకారణమని తెలిపారు. భారతీయ శాస్త్రవేత్తల ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పిన గొప్ప శాస్త్రవేత్తగా ఆయనను గుర్తించాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు తమ అంతర్లీన ప్రతిభను సైన్స్ నమూనాల రూపంలో చూపించారని, ఇది వారి అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పరిశోధనా ధోరణిని పెంపొందించడంతో పాటు విజ్ఞానాన్ని విస్తరించేందుకు సహాయపడతాయి" అన్నారు. సైన్స్ ఫెయిర్ విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డి. మహేష్, ఏ.ఓ. మల్లేష్, సి. బ్యాచ్ ఇంచార్జ్ రమేష్, ప్రైమరీ ఇంచార్జ్ స్రవంతి, ప్రీ-ప్రైమరీ ఇంచార్జ్ దుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







## శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని శాస్త్రవేత్తలుగా ఎదగండి:ఏఎంఓ సర్ఫుద్దీన్



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 28 నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గగ్గలపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సైన్స్ మేళాను షర్ఫుదిన్ ఏఎంఓ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే సైన్స్ పట్ల ఉత్సాహాన్ని పెంచుకొని మన చుట్టూ జరిగే అంశాలపై పరిశీలన జ్ఞానాన్ని పెంపొందించుకుంటూ శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. నేడు సమాజంలో జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలకు అంతరిక్షంలో సాధిస్తున్న విజయాలకు చిన్నతనం నుండే సైన్స్ పట్ల అభిరుచిని ఏర్పర్చుకోవడమే విద్యార్థుల లక్ష్యంగా ఎంచుకొని శాస్త్రవేత్తల జీవిత చరిత్రలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జె ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు జే సతీష్ రెడ్డి మాట్లాడుతూ... పదవ తరగతి విద్యార్థులకు రాబోయే పరీక్షలు అత్యంత కీలకమైనవని భయాందోళనకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షల్ని ఎదుర్కోవాలని సూచించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించిన ఉత్తమ విద్యార్థులను దత్తత తీసుకొని కార్పొరేట్ కళాశాలలో ఉచిత సీటును ఇప్పిస్తూ వారు చదివినంతవరకు ఉచిత విద్యను అందిస్తానని దానికి అయ్యే ఖర్చును భరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చన్న వందేమాతరం ఫౌండేషన్ లయన్స్ క్లబ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుండి క్రమశిక్షణ దేశభక్తి కలిగి ఉండాలని దేశం కోసం పని చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ప్రదర్శనలు సూపర్లను ఆకట్టుకున్నాయి 50 మంది శాస్త్రవేత్తల జీవిత చరిత్ర చిత్రపటాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీ రాజశేఖర్ రావు జి హెచ్ ఎం ఏం నాగరాజు స్వరూపారాణి వెంకట్ రెడ్డి వెంకటేశ్వర్లు దేవరాజు శేఖర్ సంధ్యలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి కనువిప్పు కలగాలని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో పూజ చేసిన ఎమ్మెల్సీ కవిత



కొల్లాపూర్ ఫిబ్రవరి28 నగర నిజం రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ ఎన్నికలలో ఏనియోజక వర్గంలో సభపెడితే అక్కడ ప్రజలసాక్షిగా, అప్రాంత దేవుళ్ళపై ఓట్టేసి చెబుతూ మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని చెప్పి దేవుళ్లను మరియు ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రికి కనువిప్పు కలుగజేసీ రైతురుణ మాపి, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ మరియు ఇతర హామీలను ఇవ్వాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ శాసన సభ్యులు హర్షవర్ధన్ రెడ్డి శుక్రవారం సింగోటం లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకొని రైతుల పక్షాన పూజ చేయాడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.... ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పై బడినా హామీలు అమలు చేయలేదని, గత ఏడాది ప్రభుత్వం లక్ష్మి నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి 17 కోట్లు కేటాయిస్తే నేడు ప్రజాపాలన అని అధికారంలోకి వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావు ఆ నిధులను తిరిగింపంపించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను భయబ్రాంతులకు గురిచేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

## గ్రామాలలో శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత పోలీసు శాఖది- మాజీ ఎమ్మెల్యే బీరం



కొల్లాపూర్ ఫిబ్రవరి 28 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం):పెద్దకొత్తపల్లి మండల పోలీస్ స్టేషన్ లో ఎస్ఐతో నిన్న రాత్రి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పరమేష్ పై జరిగిన దాడికి గల కారకులను గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎంఎల్సి నవీన్ కుమార్ రెడ్డి బీఆర్ ఎస్ రాష్ట నాయకులు అభిలాష్ రావు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కొల్లాపూర్ పర్యటన సందర్భంగా ఫ్లెక్సీలు కడుతున్న బీఆర్ఎస్ నేత, కొల్లాపూర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌పై రాత్రి దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ నాయకులు. దాడి సందర్భంగా పోలీసులు చోద్యం చూస్తూ ఉండిపోయారని ఆరోపిస్తున్న బీఆర్ఎస్ నేతలు. నియోజవర్గంలో ఏ గ్రామంలో శాంతి భద్రతలు లోపించిన పోలీసుల బాధ్యత మరవద్దని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## కురిమిద్ద ఉన్నత పాఠశాలలో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన





ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 28 ( నగరనిజం ) : చక్రం నుంచి విమానం దాకా, నిప్పు నుంచి అణుబాంబు దాకా, నాటకాల నుంచి త్రీడి సినిమాల దాకా, బ్లాక్ అండ్ వైట్ టీవీల నుంచి ఎల్‌సీడీ, ఎల్ఈడీల దాకా, ఉత్తరాలు మొదలుకొని సెల్‌ఫోన్, అంతర్జాలం వరకు ప్రపంచం అత్యున్నత దిశగా అడుగేయడానికి సైన్స్ మూలకారణమని కురిమిద్ద ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తు పాండురంగారెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం యాచారం మండల పరిధిలోని కురుమిద్ద ఉన్నత పాఠశాలలో విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ... నూతన వైజ్ఞానిక ఆవిష్కరణలతో మానవుడి జీవన పయనం సుఖమయంగా మారిందని తెలిపారు. మనిషి చంద్రలోకాన్ని జయించి, ఇంద్రలోకంగా మార్చి ప్రపంచాన్ని అరచేతిలో బంధించాడని, సాంకేతిక వైజ్ఞానిక రంగంలో ప్రగతి పథాన పురోగమిస్తూ మానవుడే నేడు మహనీయుడయ్యాడని వారు అన్నారు. దీనికంతటికీ కారణం ఎంతో మంది శాస్త్రవేత్తల కృషి ఫలితమే ఈ సందర్భంగా వారు తెలిపారు. రాళ్ల రాపిడితో నిప్పును పుట్టించిన దశ నుంచి ఈనాటి రాకెట్ యుగం వరకు మార్పులన్నీ వైజ్ఞానిక రంగం విజయాల ఫలితమే అని, ప్రఖ్యాత భారతీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ 'ఎఫెక్ట్' ఆవిష్కరించి నేటికి 95 వసంతాలు పూర్తయిన సందర్భంగా పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ చంద్రశేఖర వెంకటరామన్ "రామన్ ఎఫెక్ట్" ఆవిష్కరణను గుర్తుచేసుకునేందుకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని వారు తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవం నాడు దేశవ్యాప్తంగా ఇతివృత్త ఆధారిత సైన్స్ కమ్యూనికేషన్ కార్యకలాపాలు నిర్వహించబడతాయని వారు అన్నారు. ఈ సంవత్సరం ఇతివృత్తం "వికసిత్ భారత్ కోసం సైన్స్, ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం" ఇది కాక "రామన్ ఎఫెక్ట్" వంటి శాస్త్రీయ విజయాలను గౌరవించడం మరియు యువ మనస్సులలో ఆవిష్కరణలను ప్రేరేపించడం ఈ దినోత్సవ లక్ష్యంగా వారు పేర్కొన్నారు. విజ్ఞాన ప్రదర్శనలో విద్యార్థులు చేసిన కాంతి వక్రీభవనం, మైక్రోస్కోప్, నీటి శుద్ధి యంత్రం, అగ్ని పర్వతం బాగా ఆకట్టుకున్నాయి. అనంతరం విజ్ఞాన ప్రదర్శనలో చక్కటి ప్రతిభ కనబరిచిన యువ శాస్త్రవేత్తలను పాఠశాల ఉపాధ్యాయులు బహుమతులతో అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న, శ్రీనివాస్ నాయక్, అశోక్, వీరమణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ హై స్కూల్‌లో జాతీయ సైన్స్ డే వేడుకలు

**• ముఖ్య అతిథిగా హాజరైన స్కూల్ కరస్పాండెంట్ ఎన్ ప్రభాకర్ రావు.**





కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28,(నగర నిజం):దేశ ప్రజల ప్రముఖ శాస్త్రవేత్త నోబుల్ అవార్డు గ్రహీత డాక్టర్ సర్ సివి రామన్ చేసిన సేవలు దేశ ప్రజలు తరతరాల వరకు గుర్తుంచుకోవాలని బాపూజీ హై స్కూల్ కరస్పాండెంట్ ఎన్ ప్రభాకర్ రావు అన్నారు. ఈ సందర్భంగా సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలు జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి వెంకటేశ్వర్ నగర్ లోని బాపూజీ హై స్కూల్ లో జాతీయ సైన్స్ డే 2025 వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపూజీ హై స్కూల్ కరస్పాండెంట్ ఎన్ ప్రభాకర్ రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన పలు ప్రాజెక్టుల నమూనాలను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ఎన్ ప్రభాకర్ రావు.మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జరుపుకుంటామని సివి రామన్ ఎఫెక్ట్ ను కనిపెట్టిన చంద్రశేఖర్ వెంకట రామన్ తన పరిశోధన ఫలితాన్ని దృకరించిన రోజు ఫిబ్రవరి 28 అని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఆ రోజునే జాతీయ సైన్స్ డే దినోత్సవం గా జరుపుకోవాలని 1987లో భారత ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. సైన్స్ లో తన శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి డాక్టర్ సివి రామన్ అని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం నేటి విద్యార్థులు కృషి చేయాలని నేటి బాల బాలికలే రేపటి మేధావులుగా కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత వ్యాపార పరంగా అభివృద్ధి చెందాలి

**• పేట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి**



నారాయణపేట, ఫిబ్రవరి 28, ( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని, స్థానిక పాత బస్టాండ్ దగ్గర కాంగ్రెస్ యువ నాయకుడు గేస్ నూతన పుట్ వేర్ షాపును, కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించడం జరిగినది. యువత వ్యాపారపరంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు,మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెలగుంది వీరన్న , మరికల్ టౌన్ అధ్యక్షులు హరీష్ , మరియు కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆంజనేయులు , వీరితోపాటు మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# ఘనంగా సివి రామన్ జాతీయ సైన్స్ దినోత్సవం

### సివి రామన్ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్



నారాయణపేట,ఫిబ్రవరి 28, ( నగర నిజం):నారాయణపేట జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ నిర్వహించుకొని విద్యార్థులకు క్విజ్ ముగ్గుల పోటీ డ్రాయింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మరియు జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ మాట్లాడుతూ ద్రవాలపై పడిన కాంతి కిరణాలు ఎలా పరిక్షేపం చెందుతాయో (చెదురుతాయో) తెలిపే పరిశోధన ఫలితాన్నే రామన్ ఎఫెక్ట్ అంటారు.రామన్ 1928లో ఒక రంగు కాంతి పుంజం ఒక ద్రవంలోకి ప్రవేశించినప్పుడు, ఆ ద్రవం ద్వారా చెల్లాచెదురుగా ఉన్న కాంతిలో ఒక భాగం వేరే రంగులో ఉంటుందని కనుగొన్నారు.ఏటా ఒక్కో థీమ్‌తో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుతుంటారు. 2025వ సంవత్సరంలో "వికసిత్ భారత్ కోసం సైన్స్ మరియు ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ కోసం భారతీయ యువతకు సాధికారత" థీమ్‌తో ఈ జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో విజయ మధుసూదన్ రావు లక్ష్మణ్ ప్రతాప్ నరసింహ శశిరేఖ నిర్మల మంగళ శ్రీదేవి రఘురాం రెడ్డి , మాణిక్యప్ప వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యాప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేయాలి

## జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్



నాగర్ కర్నూల్ జిల్లా ఫిబ్రవరి 28 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్ లో 2024 అక్టోబర్లో డీఎస్సీ ద్వారా నియామకం అయిన 129 నూతన ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో తెలుగు ఇంగ్లీష్ గణితం పరిసరాల విజ్ఞానం సబ్జెక్ట్స్ పై శిక్షణలో భాగంగా ఈరోజు మొదటి రోజు ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో భాగంగా ఏఎంవో షర్ఫుద్దీన్ మాట్లాడుతూ... విద్యార్థులలో కనీస సామర్థ్యాల సాధనకై తొలిమెట్టు (ఎఫ్ ఎల్ ఎన్) కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని, విద్యార్థుల్లో విద్యాప్రమాణాలు పెంపొందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధిక్ అహ్మద్ రిసోర్స్ పర్సన్స్ లక్ష్మీనరసింహారావు మణికంఠ శ్రీనివాస్ రెడ్డి సాయిరెడ్డి పాండు నారాయణరావు నెహ్రూ ప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొని,పలు బోధనాంశాలపై చర్చించారు.

# రెయిన్బో పాఠశాలలో విజయవంతమైన సైన్స్ ఫెయిర్






నారాయణపేట,ఫిబ్రవరి 28,( నగర నిజం ):నారాయణ పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో రెయిన్బో పాఠశాలలో శుక్రవారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. శుక్రవారం మరికల్ మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు రెయిన్బో పాఠశాలలో తయారుచేసిన వస్తువులను పరిశీలించారు. రెయిన్బో పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని చూసి మరికల్ మండల ఎంఈఓ మనోరంజని ఆధ్వరంలో ఆధ్వరంలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది. విద్యార్థులు తయారుచేసి సామాగ్రిని పరిశీలించి రెయిన్బో మహమ్మద్ షఫీ, పాఠశాల ఉపాధ్యాయులను ని ఆమె అభినందించారు. ప్రతి సంవత్సరం ఇలాగే సైన్ స్ఫేర్ కార్యక్రమాన్ని ఇలాగే నిర్వహించాలని ఉపాధ్యాయులను ఎంఈఓ కోరారు. ఈ కార్యక్రమంలో మరికల్ రెయిన్బో పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ షఫీ, రెయిన్బో పాఠశాల ప్రిన్సిపల్ అస్మా, ఉపాధ్యాయులు పిజ్జా, నందిని శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# మైలారం మల్లన్న నామస్మరణతో మారుమోగిన వెంకటాయపల్లి

### డోలు చప్పులు,శివసత్తుల పూనకాలతో మల్లన్న స్వామి ఊరేగింపు
### గొలుసు తెంపు కార్యక్రమానికి హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి
### ఇనుముతో చేసిన గొలుసును మల్లన్న భక్తుడు చేతులతో తెంపడం ప్రత్యేకమైన విశేషం









ఫిబ్రవరి 28,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం శివరాత్రి తర్వాత వచ్చే అమావాస్య రోజు మైలారం మల్లన్న స్వామి జాతర రెండు రోజులు జరుగును.ఈ సందర్భంగా గురువారం రాత్రి మల్లన్న స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించడం జరిగింది.శుక్రవారం రోజు ఉదయం డోలు చప్పులు,శివసత్తుల పునకాలతో గ్రామంలో ఊరేగింపు చేశారు.అనంతరం ఈ జాతరలో ప్రత్యేకమైన గొలుసు తెంపుడు కార్యక్రమం మల్లన్న స్వామి ఆలయం ముందు నిర్వహించారు.ఇనుముతో చేసిన గొలుసును మల్లన్న భక్తుడు చేతులతో ఒకటేసారి తెంపడం ప్రత్యేకమైన విశేషం.ఈ గొలుసు తెంపుడు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే మసూదన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మల్లన్న స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.మల్లన్న స్వామి జాతరకు వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు.అనంతరం భక్తులకు అన్నదానం చేయడం జరిగింది.

# ఇందిరమ్మ పాలనలోనే సంక్షేమ పథకాలు

### పల్లె గడ్డ గ్రామానికి 66 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
### పేట జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి



నారాయణపేట,ఫిబ్రవరి 28, ( నగర నిజం):ఇందిరమ్మ పాలనలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా లోని మరికల్ మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లు 66 మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. ఇట్టి ఇందిరమ్మ ఇండ్ల పనులను అధికారులు, నాయకులు ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో మరికల్ ఎంపిడిఓ కొండన్న, ఎం పి ఓ పావని, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలగొంది వీరన్న,మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, పల్లె గడ్డ రాయుడు, టైసన్ రాఘవేంద్ర రామకృష్ణారెడ్డి చెన్నయ్య గోవర్ధన్, మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



నారాయణపేట,ఫిబ్రవరి 28,( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవంను నిర్వహించడం జరిగింది. ధన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి దేవస్థానంలో కోడూరు భజన మండలి బృందం

### అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొన్న శ్రీ వరదరాజ స్వామి భజన మండలి సభ్యులు



ఫిబ్రవరి 28,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ మండలం కోడూరు గ్రామానికి సంబంధించిన శ్రీ వరదరాజ స్వామి భజన మండలి తిరుమల తిరుపతి దేవస్థానం లో అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అఖండ హరినామ సంకీర్తన భజనలో పాల్గొనడం వల్ల ఎంతో పుణ్యఫలం దొరుకుతుందని,ఈ అవకాశం తమకు దొరకడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగలి బాలరాజ్,ఆంజనేయులు, గానుగ చెన్నయ్య,రాఘవులు గౌడ్ ,బోయ కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను కలిసిన మాజీ కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఫిబ్రవరి, 28,(నగరనిజం ): ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మూడవ వార్డు తాజా మాజీ కౌన్సిలర్, లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య , ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి తో కలిసి శుక్రవారం ఎర్రవల్లిలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ను వారి వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిశారుఈ సందర్భంగా మర్కంటి కనకయ్య మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి కోసం కేసీఆర్ ఎన్నో నిధులు కేటాయించారని, వారి హయాంలో గజ్వేల్ నియోజక వర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, అన్నారు, అలాగే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రాజకీయాల గురించి చర్చించారని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలని, ముదిరాజులు రాజకీయంగా ఎదగాలని, కెసిఆర్ తెలిపారని అన్నారు, అన్ని విధాల అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారని అన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎఫ్.డి.సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , ఫిబ్రవరి, 28,(నగరనిజం): మున్సిపల్ 1వ వార్డుకు చెందిన మున్వర్ హుస్సేన్ నిన్న హైదరాబాద్ లో రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసుకున్న మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి,మాజీ చైర్మన్ రాజమౌళి గుప్తా,వైస్ చైర్మన్ జక్కియొద్దీన్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా,1వ వార్డ్ మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు,వార్డు అధ్యక్షులు బాకీ స్వామి సోషల్ మీడియా పట్టణ అధ్యక్షులు ఎండి.కరీం ,సీనియర్ నాయకలు సంగేళ్ళ నర్సిహములు,ఎర్రవాడ నాగరాజు, సంగాపురం రవి,ఎర్రవాడ బాల కృష్ణ,ఎర్రవాడ కర్ణాకర్,లింగంగారి రాజు,బుడిగే ప్రవీణ్ కుమార్ ,బయనగారి స్వామి,మైస ప్రభుదాస్,తదితరులు మృతిని కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. మృతినికి సోదరులు జహంగీర్, డాక్టర్ అన్వర్, భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు ఉచితంగా కంప్యూటర్లు అందజేసిన ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్




చౌటుప్పల్ ఫిబ్రవరి 28 (నగర నిజం) : చౌటుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఐడిబిఐ బ్యాంకు వారి సహకారంతో పాఠశాలకు నాలుగు కంప్యూటర్లు, హెడ్సెట్స్ బహుకరించారు.బ్యాంకు మేనేజర్ స్ఫూర్తి, బ్యాంక్ ఆఫీసర్స్ గీతా, వేణు జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ చేతులమీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శివకుమార్ కు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులకు కంప్యూటర్ జ్ఞానం అవసరమని ఇంగ్లీష్ భాషా నైపుణ్యం పెంపొందించు కోవడానికి ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు.విద్యార్థులు వీటిని ఉపయోగించుకొని తమ నైపుణ్యాలను పెంచుకోవాలని కోరారు.కంప్యూటర్స్ బహుకరించిన ఐడిబిఐ బ్యాంకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఐడిబిఐ కొండాపూర్ శాఖ మేనేజర్ స్ఫూర్తి మాట్లాడుతూ తమ బ్యాంకు పేద విద్యార్థులకు కంప్యూటర్ జ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్ జ్ఞానం అవసరమని చౌటుప్పల్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్లు బహుకరిస్తున్నామని తెలిపారు.వీటిని ఉపయోగించుకొని ఇంగ్లీష్ భాషా సామర్థ్యము కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శివకుమార్ మాట్లాడుతూ ఐడిబిఐ బ్యాంకు వారు మా పాఠశాల పేద విద్యార్థులకు కంప్యూటర్‌పరిజ్ఞానము ఇంగ్లీష్ భాషా సామర్థ్యాల పెంపుదలకు ఐడిబిఐ బ్యాంకు వారు బహూకరించిన కంప్యూటర్లను సద్వినియోగం చేసుకొని పిల్లలకు లాంగ్వేజ్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని తద్వారా ఇంగ్లీష్ పరిజ్ఞానాన్ని పెంచుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందము పాల్గొన్నారు.

# ట్రినీటి స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




చౌటుప్పల్ ఫిబ్రవరి 28 (నగర నిజం) : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి సైన్స్ దినోత్సవం ఘనంగా జరిపారు.ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ సివి రామన్ భారతదేశంలో సైన్స్ విభాగంలో మొట్టమొదట నోబెల్ బహుమతి అందుకున్న వ్యక్తి సివి రామన్ అని భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇచ్చి అతని పేరు మీద ఫిబ్రవరి 28 రోజున సైన్స్ దినోత్సవం ప్రకటించింది అన్నారు. అలాగే స్కూల్లో విద్యార్థులు సైన్స్ విభాగంలో వివిధ ప్రయోగాలు చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని సైంటిస్టులుగా ఎదగాలి-ఎంఈఓ




కొల్లాపూర్ ఫిబ్రవరి 28 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పానుగల్ మండల పరిధిలోని పానగల్, రేమద్దుల, కేతేపల్లి ఉన్నత, గోప్లాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాసులు ఆయాపాఠశాలలను సందర్శించి విద్యార్థులు తమ మేధాశక్తితో తయారుచేసి ప్రదర్శించిన సైన్స్ ప్రయోగాలను పరిశీలించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఎంఈఓ బి శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని సైంటిస్టులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సిఆర్పిలు పాల్గొన్నారు.


# కోతుల బెడద: పానుగల్ ఎస్సీ కాలనీవాసుల ఆవేదన





పానుగల్, ఫిబ్రవరి 28, (ప్రతినిధి-ఎర్రమను బాలరాజు) : వనపర్తి జిల్లా పానుగల్ మండలంలో కోతుల బెడద రోజురోజుకు పెరిగిపోతున్నది. తాజాగా, మండలంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం ఓ మహిళపై కోతుల దాడి జరగడం స్థానికులను భయాందోళనకు గురి చేసింది. తప్పేట శాంతమ్మ ఇంట్లోకి ప్రవేశించిన కోతిని తరిమే ప్రయత్నంలో, కోతి ఆమెపై దాడి చేయగా, మరికొన్ని కోతులు వచ్చి ఆమె తలపై దాడి చేశాయి.ఈ ఘటనతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. గతంలో కూడా పానుగల్ మండలంలో కోతుల దాడుల వల్ల అనేకమంది గాయపడ్డారు. అయినప్పటికీ, ఇప్పటివరకు దీనికి సరైన పరిష్కారం లేకపోవడం పట్ల గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కోతుల తరలింపు కార్యక్రమం ఏమైందో? కొంతకాలం క్రితం కోతుల తరలింపునకు చర్యలు తీసుకునేందుకు గ్రామస్థుల నుండి రూ. 500 చొప్పున వసూలు చేశారు. కానీ ఆ చర్యల ఫలితం ఏమైందో తెలియకపోవడం, ఇప్పటికీ కోతుల బెడద అలాగే కొనసాగడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం స్పందించాలంటూ వాసుల విజ్ఞప్తి,పానుగల్ మండలంలోని అధికారులు, రాజకీయ నాయకులు ఈ సమస్యను పట్టించుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్సీ కాలనీ వాసులు, గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కోతుల బెడద నుండి గర్భిణీలు, వృద్ధులు, చిన్నారులు అధికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, త్వరలోనే పరిష్కారం లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# ఈదులపల్లి గ్రామంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 28 నగర నిజం నందిగామ మండల పరిధిలోని ఈదులపల్లి గ్రామంలో శ్రీ వీరభద్ర నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరై ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ఈదులపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం శివపార్వతుల కళ్యాణం జరపడం జరుగుతుందని ఈ కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కళ్యాణ మహోత్సవంలో పాల్గొని దేవుని కృపకు పాత్రులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూరు మున్సిపల్ చైర్పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, చేగుర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, చేగుర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్, బండోనిగూడ గ్రామ మాజీ సర్పంచ్ జె కుమార్, నర్సప్ప గూడ మాజీ సర్పంచ్ గోవింద అశోక్, తీగాపూర్ మాజీ సర్పంచ్ రమాదేవి రమేష్, బుగ్గోనిగూడ మాజీ సర్పంచ్ బండి నీలమ్మ రాజు, చేగూర్ సింగిల్ విండో డైరెక్టర్ నరసింహ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# జె. బసవరాజ్ ఫార్మసిస్ట్కి ఘన సన్మానం

### పేట జిల్లా డిఎంహెచ్వో సౌభాగ్య లక్ష్మి



నారాయణపేట, ఫిబ్రవరి 28, (నగరనిజం ):నారాయణపేట జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఫార్మసిస్ట్ జే. బసవరాజు ఎంతో మంచిగా బాధ్యతగా పనిచేయడం జరిగిందని ఆమె అన్నారు. శుక్రవారం నారంపేట జిల్లాలోని మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణపేట డిఎంహెచ్వో సబ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జే.బస్వరాజ్ ఫార్మసిస్ట్ చేసిన సేవలను వారు కొనియాడారు. అనంతరం శాలువాలు పూలమాలలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, కిరీటి, డాక్టర్ రహమత్ డాక్టర్ రైమన్, అరవింద్ కుమార్, ఉమ్మడి జిల్లా ఫార్మసిస్టులు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా భ్రమరాంబిక మల్లికార్జున ఆలయం వద్ద అభిషేకం చేస్తున్న మాజీ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్,



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 28 నగర నిజం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులు వెంకమ్మగూడ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో అభిషేక ప్రియుడికి ప్రత్యేక పూజలు చేశారు. అందరూ సుఖసంతోషాలతో..ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించమని త్రినేత్రుని వేడుకున్నారు. ఈ పూజలో మంచన్ పల్లి రాములు గౌడ్, లక్ష్మమ్మ, ఏం రాజు గౌడ్, మాజీ ఎంపీపీ ఎం ప్రియాంక శివ శంకర్ గౌడ్ ప్రణవ్ గౌడ్ ప్రావస్థిక ఆధ్విక శివాన్స్ గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా మల్లికార్జున ఆలయం వద్ద అభిషేకం చేస్తున్న డీలర్ శ్రీనివాస్ గౌడ్ దంపతులు, రిపోర్టర్ బంటారం బాలరాజ్ గౌడ్ దంపతులు






షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 28 నగర నిజం నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామంలో ఆలయ పూజారి మల్లికార్జున్, సమక్షంలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం ఎం రాణమ్మ విట్టలయ్య గౌడ్, కుమారుడు, చేగుర్ రేషన్ డీలర్ మంచన్ పల్లి నిర్మల శ్రీనివాస్ గౌడ్, దంపతులు మరియు బంటారం వసంత కుమారుడు రిపోర్టర్ బంటారం మానస బాలరాజు గౌడ్, బంటారం, ప్రియాంక శ్రీకాంత్ గౌడ్, దంపతులు దేవాలయంలో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ విజయాన్ని, శాంతిని, సంతోషాన్ని అందించాలని కోరుకున్నట్లు తెలిపారు.... ఈ కార్యక్రమంలో మంచన్ పల్లి భాగ్యమ్మ, లక్ష్మయ్య గౌడ్, మాజీ వార్డు మెంబర్ మాధురి యాదగిరి గౌడ్, మరియు ఎం నందు గౌడ్, ఎం రాజేష్ గౌడ్, బంటారం కీర్తన, బంటారం యశ్వంత్ గౌడ్, బంటారం శ్రీఆంచిక పాల్గొన్నారు.

# ఎస్ఎల్బీసీ సంఘటన తెలంగాణ ప్రజానీకాన్ని కుదిపివేసింది

### రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై రేవంత్ రెడ్డి బహిరంగ చర్చకు రావాలి
### బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్



హైద్రాబాద్ ఫిబ్రవరి 28. (నగరనిజం): ఎస్ఎల్బీసీ సంఘటన తెలంగాణ ప్రజానీకాన్ని కుదిపివేసిందని, వర్కర్స్ క్షేమ సమాచారాలు ఇంకా తెలియరాకపోవడం పట్లబీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు.శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ...2004లో వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నల్గొండకు మంచి నీరు అందించాలని ఈ ఎస్ఎల్బీసీని ప్రారంభించారని,2004 నుంచి ఇప్పటి వరకు పనులు పూర్తి కాలేదు.. కానీ వ్యయం పెరిగిందన్నారు.నల్గొండలో జలయజ్ఞం పేరుతో నిర్వహించిన చర్చా వేదికలో తాను ఇంజనీర్ నే అని కోమటిరెడ్డి వెంకటరెడ్డి వచ్చారుజేపీ అనే సంస్థకి ఈ ప్రాజెక్టును కట్టబెట్టారని విమర్శించారు.సబ్ కాంట్రాక్ట్ కోసం ఓ కాంగ్రెస్ నేత జేపీ సంస్థను ముప్పు తిప్పలు పెట్టారన్నారుటెన్ జన్ పత్ ఆదేశాలతో ఆ కాంగ్రెస్ నేతకు సబ్ కాంట్రాక్ట్ ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జేపీ సంస్థ తట్ట మట్టి తీయలేదు ఎనిమిది సంవత్సరాల తరువాత పనులు ప్రారంభించారు టీబియం ద్వారా పనులు ప్రారంభించిన నాలుగు రోజులకే ఈ ప్రమాదం జరిగిందన్నారుటీబియం విధానం ఇక్కడ అనువైంది కాదని ముందే చెప్పాను కోమటి రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసి ఈ ప్రాజెక్టును నడిపిస్తున్నారుకాంగ్రెస్ నాయకులు నల్లగొండ ప్రజలకు అన్యాయం చేస్తున్నారన్నారు.జేపీ సమస్తకి డిల్లీ అండదండలు ఉండటం వల్లే జేపీ సంస్థకే మళ్లీ కట్టబెట్టారని ఆరోపించారు.కాంగ్రెస్ నాయకులు జేబు నింపుకునేందుకు ప్రాజెక్టుల డిజైన్ రూపకల్పన చేస్తున్నారుకోట్ల రూపాయల ముడుపుల వ్యవహారం దాగి ఉందని,న్యాయమూర్తితో న్యాయ విచారణ జరిపించాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ హత్యా రాజకీయాలకు పాల్పడుతోందిహత్యలపైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.కేంద్రం నుంచి అనేక శాఖల నుంచి పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయని టిలిపారు.రేవంత్ రెడ్డి ప్రకటనలు విలువైనవి కావు,కాంగ్రెస్ ప్రతిష్ట దిగజారిపోతుంటే కేంద్రమంత్రిపై విమర్శలు చేస్తున్నారన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత దిగజారిపోయిందనే అంశంపై రేవంత్ రెడ్డి బహిరంగ చర్చకు రావాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# నైపుణ్యం,అభివృద్ధి సాంస్కృతిక సెంటర్ల ఏర్పాటుకు కృషి

### మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్



మేడ్చల్ ఫిబ్రవరి 28 (నగరనిజం) : ఆది లీలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నైపుణ్యం అభివృద్ధి మరియు సాంస్కృతిక సెంటర్ల ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అందించనున్నట్లు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ హామీ ఇచ్చారు.ఆదిలీలా ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆదినారాయణ నేతృత్వం లో ప్రతినిధుల బృందం ఈటెల రాజేందర్ ను క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆదిలీలా ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూయువతను మరియు మహిళలను చైతన్యపరిచి అభివృద్ధి పరిచే దిశగా అది లీలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నైపుణ్యం అభివృద్ధి మరియు సాంస్కృతిక సెంటర్లను ఏర్పాటు చేసి స్వయం ఉపాధి మరియు ఉద్యోగ అవకాశాలలో ప్రావీణ్యం పెంచే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు . మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో ఆదిలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నైపుణ్యం అభివృద్ధి మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ద్వారా ఆదిలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ సానుకూలంగా స్పందిస్తూ అందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు ఈ సందర్భంగా మార్చి నెలలో ఢిల్లీలోని ఆంధ్ర తెలంగాణ భవన్లో ఆదిలీలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉగాది ఉత్సవాలకు విశిష్ట అతిథిగా ఆహ్వానించారు కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబి శ్రీధర్ మన రామరాజ్యం పార్టీ జాతీయ అధ్యక్షుడు ధణేష్ కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దుబ్బలో జాతీయ సైన్స్ దినోత్సవం



నిజామాబాద్ ఫిబ్రవరి 28(నగరనిజం) జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ దుబ్బ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో సైన్స్ ఎగ్జిబిషన్ను నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ను ప్రభుత్వం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాస్ ప్రారంభించి, పాల్గొన్న వారికి బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరినీ అభినందించారు... ఇందులో ప్రైమరీ స్కూల్ టీచర్లు, హైస్కూల్ టీచర్లు, టిపిసిప అధ్యక్షులు టి.కేశవ్ కుమార్ కూడా పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# రంగారెడ్డి జిల్లాలో టీయూడబ్ల్యూజే -ఐజేయూ బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమము



మొయినాబాద్, 28 (నగర నిజం)రంగారెడ్డి జిల్లాలో టీయూడబ్ల్యూజే -ఐజేయూ బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా యూనియన్ కార్యవర్గ సమావేశం తొర్రుర్ లోని శ్రీరస్థ బ్యాంకెట్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 3 వ తేదీ వరకు జిల్లాలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన తర్వాత జిల్లా మహాసభలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ మహాసభల సందర్భంగా జిల్లాలో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయా నియోజకవర్గాలకు జిల్లా కమిటీ బాధ్యులు, ఆయా ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు ఇంచార్జ్ లుగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. జిల్లా బాధ్యులు సమిష్టిగా కృషి చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యునియాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మాఫీసిల్ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్, జాతీయ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలీమ్ పాషా, సత్యనారాయణ,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు కటకం సుభాష్, ప్రసాద్, సంయుక్త కార్యదర్శులు జగన్ గౌడ్, రాజేష్,కోశాధికారి సంరెడ్డి శశిపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాండు, వెగ్గలం శ్యామ్, బద్ధుల మల్లేష్ యాదవ్, దర్శనం జంగయ్య, రచ్చ శేఖర్, ఆవంచ సురేందర్, పాల్గొన్నారు.

# కన్హా శాంతి వనంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ తో నందిగామ జర్నలిస్టులు



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 28 నగర నిజం తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ, స్కిల్ డెవలప్మెంట్, పారిశ్రామిక రంగంలో దేశ విదేశీయులను పెట్టుబడులతో ఆకర్షిస్తూ ప్రపంచ అగ్రదేశాల సరసన నిలపడానికి కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జెఎస్ రంజన్ ను నందిగామ జర్నలిస్టులు శుక్రవారం కన్హా శాంతి వనంలో మర్యాదపూర్వకంగా కలిసి మాట మంతి జరిపారు. రాష్ట్ర ఐటి ముఖ్య కార్యదర్శిని కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టులు ధార యాదయ్య, గోవింద్ కరుణప్ప, ఇప్పల్లపల్లి బాలుతో పాటు సార రవికుమార్ గౌడ్, కుంచం సంతోష్ గుప్త, జంగ చందు, జరుపుల చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# స్టార్ చిల్డ్రన్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు





పాల్వంచ, ఫిబ్రవరి 28(నగర నిజం ) : స్థానిక మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్ రెడ్డి, సైన్స్ అధ్యాపకులు జి. స్వరూప రాణి, ఎస్. ప్రశాంతి మాట్లాడుతూ, భారతీయ భౌతిక శాస్త్రవేత్త సి.వి. రామన్ చేసిన విశేష సేవలను కొనియాడారు.వారంతా మాట్లాడుతూ, ఆధునిక ప్రపంచంలో విజ్ఞానం లేనిదే జీవితం అసాధ్యమని, సి.వి. రామన్ తొలి భారతీయుడిగా భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి సాధించడం మనకు గర్వకారణమని తెలిపారు. భారతీయ శాస్త్రవేత్తల ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పిన గొప్ప శాస్త్రవేత్తగా ఆయనను గుర్తించాలన్నారు.కరస్పాండెంట్ జి. భాస్కరరావు మాట్లాడుతూ, సి.వి. రామన్ భారత విజ్ఞాన ప్రపంచంలో ధృవతారగా నిలిచారని, ఆయన చేసిన పరిశోధనలు ప్రపంచ స్థాయిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించాయని అన్నారు. అనంతరం, విద్యాలయ సైన్స్ అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు వారి మేధో సంపత్తిని, సృజనాత్మకతను ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమంలో ఝాన్సీ, గీత, మహేశ్వరి, సత్యప్రసాద్, స్వాతి, శ్వేత, లక్ష్మి, సుల్తానా తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జమ్మిబండ నారాయణ పాఠశాలలో అకాడమిక్ ప్రదర్శన





ఖమ్మం :ఫిబ్రవరి 28,( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం : జమ్మిబండ నారాయణ పాఠశాలలో విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో ఆకట్టుకునే ప్రాజెక్టులను ప్రదర్శించారు . ఈ అకడమిక్ ఫెయిర్ విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే విధంగా అందరికీ చిరస్మరణీయమైన అనుభూతిని కలిగించింది . ఈ కార్యక్రమంలో ఏజీఎం రాంకి , సెంచరీ స్కూల్స్ అధినేత ప్రభాకర్ సతీమణి గవర్నమెంట్ టీచర్ మాధవి జెడ్ సి ఓ ప్రవీణ్ ఆర్ ఐ క్రాంతి ప్రిన్సిపల్ రేఖ ఏ ఒ నరసింహారావు పి ఈ టి రాము తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని ఏడవ తరగతి విద్యార్థులు యం సహస్ర అభినందించిన ప్రిన్సిపల్ దీప



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 28 నగర నిజం నందిగామ మండల పరిధిలోని సన్ జోసెఫ్ జ్ఞాన జ్యోతి స్కూల్ ప్రిన్సిపల్ దీప టీచర్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సన్ జోసెఫ్ జ్ఞాన జ్యోతి పాఠశాలలను సందర్శించి విద్యార్థులు తమ మేధాశక్తితో తయారుచేసి ప్రదర్శించిన సైన్స్ ప్రయోగాలను పరిశీలించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రిన్సిపల్ దీప టీచర్ మాట్లాడుతూ... విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని సైంటిస్టులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు ఆల్ బియా, మౌనిక, శ్రావణి, సుజాత, హరియా, అను, జోష్ణన, హైమావతి, లిడ్జి,పాల్గొన్నారు.

# హైర్ బస్ డ్రైవర్లకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు

## ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు హెచ్చరిక



ఖమ్మం :ఫిబ్రవరి 28,( నగర నిజం ప్రతినిధి ):ఇటీవల తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ( టి జి ఎస్ ఆర్ టి సి) విడుదల చేసిన ఔట్సోర్సింగ్ ఉద్యోగాల విషయంలో హైర్ బస్ డ్రైవర్లను తీసుకోబోమంటూ వెనక్కి పంపటాన్ని సహించేది లేదని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు హెచ్చరించారు. అవుట్సోర్సింగ్ ఉద్యోగాల విషయంలో తమకు అన్యాయం జరుగుతుందని, తమను కూడా అవుట్సోర్సింగ్ ఉద్యోగాలకు ఎంపిక చేయాలని ఖమ్మం జిల్లాలోని హైర్ బస్సు డ్రైవర్ లందరూ హైర్ బస్సులను నిలుపుదల చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ఖమ్మం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రామాంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. గురువారం రోజున సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం హైర్ బస్ డ్రైవర్లను పిలిపించి, అర్హత ఉన్న వాళ్ళని ఉద్యోగానికి ఎంపిక చేసి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉంచుకొని చివరకు హైర్ బస్ డ్రైవర్లకు ఔట్సోర్సింగ్ లో ఇవ్వబడుదని చెప్పటం దారుణమన్నారు. గత పది సంవత్సరాల కాలంగా ఆర్టీసీ సంస్థ లాభాల్లో నడవడానికి అద్దె బస్సు డ్రైవర్లు ఎంతగానో కృషి చేశారన్నారు. 12 సంవత్సరాలు పనిచేసిన కాలంలో చిన్న యాక్సిడెంట్ కూడా జరగకుండా బస్సును నడిపిన అనుభవజ్ఞులను తీసుకోకుండా కొత్తవారిని తీసుకోవటం వలన సంస్థకు నష్టం వాటిల్లుతుందన్నారు. పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ - 1957 ప్రకారం ఉద్యోగానికి అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవటానికి అవకాశం ఉందన్నారు. అదే చట్టంలో అర్హతలు ఉన్న వారిని వెనక్కి పంపించడం చట్ట నిత్య నేరమన్నారు అంతేకాకుండా ఇది సహజ న్యాయ సూత్రాలకు కూడా వ్యతిరేకమన్నారు సమావేశ అనంతరం వీరిని కూడా అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా తీసుకోవడానికి మరొకసారి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయాలని రీజనల్ మేనేజర్ కు వినతి పత్రం అందించగా ఉద్యోగాలలో అందరికీ అవకాశం కల్పిస్తామని ఆర్ఎం చెప్పినట్లు ఆయన తెలియజేశారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హైర్ బస్ యూనియన్ అధ్యక్షులు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి డి. శ్రీకాంత్ కార్యదర్శులు దాసరి వీరన్న తుమ్మ వేణు ఉపాధ్యక్షులు నల్లగొండ అంజి, మహేశ్ కోశాధికారి లక్ష్మణ్ నాయకులు ముధాకర్ సైదులు హరి ప్రసాద్ అమరేందర్ రెడ్డి రాము పృధ్వి చలపతి రెడ్డి రవి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిసి వినతి పత్రం అందించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా రెవిన్యూ ఆఫీస్ స్లీపర్స్




ఖమ్మం :ఫిబ్రవరి 28,( నగర నిజం ప్రతినిధి ):ఉమ్మడి ఖమ్మం జిల్లా లో రెవిన్యూ ఆఫీసులో పనిచేస్తున్న గత 30 సంవత్సరాలుగా ఆఫీసులు ఉడుస్తూ సేవలు చేస్తున్నాం అయినా కనికారం లేదు గతంలో 4000 వేల రూపాయల వేతనం ఇచ్చేవారు . ప్రస్తుతం 2000 వేల రూపాయలు ఇస్తున్నారు . ఈ 2000 కూడా 9 నెలలుగా ఇవ్వడం లేదు అంటూ హైదరాబాద్ తెలంగాణ జన సమితి నాంపల్లి ఆఫీసు కు వెళ్లి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులును కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా వారు రెవిన్యూ మినిస్టర్ తోటి మరియు గవర్నమెంట్ తోటి మీ జీతాలు మీ ఉద్యోగ భద్రత గురించి మాట్లాడి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ వి.బాబు , రాష్ట్ర నాయకులు రామనాథం జిల్లా నాయకులు రవి నాగేశ్వరావు రెవిన్యూ స్లీపర్సు పొన్నపల్లి సుగుణ తంబళ్ల అరుణ ఎస్ కే మదర్ బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# -మార్చి 3లోపు సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి - టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి

## త్వరలోనే జిల్లా మహాసభలు నిర్వహిస్తామని ప్రకటన

## తొర్రూరు వేదికగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కార్యవర్గం భేటీ





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 28(నగరనిజం ప్రతినిధి):మార్చి 3వ తేదీలోపు రంగారెడ్డి జిల్లాలో టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సంకల్పించినట్లు జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం నిర్ణీత గడువు లోపల సభ్యత్వం నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన జిల్లా కమిటీ బాధ్యులకు సూచించారు. సమిష్టి కృషితో సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని శ్రీకాంత్ రెడ్డి జిల్లా నేతలకు పిలుపునిచ్చారు. త్వరలోనే టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి మహాసభలు నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో శుక్రవారం నాడు రంగారెడ్డి జిల్లా లోని తొర్రూరు శ్రీరస్తు బ్యాంకెట్ హాల్ లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన యూనియన్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి.... త్వరలోనే రంగారెడ్డి జిల్లా మహాసభ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. మహాసభ నిర్వహణకు ముందు సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర కమిటీ ఆదేశించిందని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర కమిటీ సూచన మేరకు మార్చి 3వ తేదీలోపు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు ప్రక్రియను చేపట్టాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. ఇందుకోసం నిర్ణీత గడువు లోపల సభ్యత్వ నమోదు ప్రక్రియ ను పూర్తి చేయడానికి జిల్లా కమిటీ కృషి చేయాలని శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న సభ్యుల తో పాటు కొత్తగా సభ్యత్వం తీసుకోదల్చుకున్నవారు దరఖాస్తు ఫారం తోపాటు 160 రూపాయలు ఫీజుగా చెల్లించాల్సిఉంటుందని ఆయన స్పష్టం చేశారు. సభ్యత్వ నమోదు ప్రక్రియలో ఆయా నియోజకవర్గాలకు చెందిన జిల్లా కమిటీ బాధ్యులతో పాటు స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఇన్చార్జీలుగా వ్యవహరిస్తారని కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి వెల్లడించారు. సమిష్టి కృషితో సభ్యత్వ నమోదును పూర్తి చేయాలన్నారు.

### 25 ఏళ్లు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు సన్మానం

జిల్లా మహాసభల సందర్భంగా రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జర్నలిజం వృత్తిలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సీనియర్ జర్నలిస్టులకు జిల్లా యూనియన్ తరపున గౌరవ సన్మానం నిర్వహించాలని నిర్ణయించినట్లు అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి ప్రకటించారు. ఈ సమావేశంలో టీయుడబ్ల్యూజేమఫీసిల్ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్, యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల శ్రీనివాస్, యూనియన్ జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మహమ్మద్‌సలీం పాషా, సత్యనారాయణ, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కటకం సుభాష్, ప్రసాద్, సంయుక్త కార్యదర్శులు జగన్ గౌడ్, రాజేష్, కోశాధికారి సంరెడ్డి శశి పాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాండు, వెగ్గలం శ్యామ్, బద్దుల మల్లేష్ యాదవ్, దర్శనం జంగయ్య, రచ్చ శేఖర్, ఆవంచ సురేందర్, ఎలక్ట్రానిక్ మీడియా సంయుక్త కార్యదర్శి మధు పాల్గొన్నారు.



# విద్యుత్ సరఫరాలో అంతరయం

## మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి



మహేశ్వరం ఫిబ్రవరి 28 నగరనిజం) :నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా తుక్కుగూడ సర్దార్ నగర్ బాసావ్ గూడా తదితర ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మహిళా సాధికారతకు కట్టుబడి ఇందిరమ్మ సర్కారు

## ఇంటర్నేషనల్ ఉమెన్ సమ్మిట్ లో మంత్రి కొండా సురేఖ





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 నగర నిజం:తెలంగాణలో అధికారంలో ఉన్న ఇందిరమ్మ ప్రభుత్వం మహిళా సాధికారతకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని... ఉమెన్ ఎంపవర్‌మెంటుకి అనువైన వాతావరణాన్ని సృష్టించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పునరుద్ఘాటించారు. శుక్రవారం హైదరాబాదులో ఉమెన్స్ ఇంటర్నేషనల్ సమ్మిట్ ఆన్ ఆంట్రప్రెన్యూర్ అండ్ బీ2బీ ఎక్స్‌పో – 2025లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మట్లాడుతూ చారిత్రక నాయకురాలు రాణి రుద్రమ దేవి నుంచి మొదలుకొని నేటి వ్యాపారవేత్తల వరకు మహిళలు సమాజానికి వెన్నెముకగా ఉన్నారని పేర్కొన్నారు. వారి సాధికారత సామాజిక పురోగతి మాత్రమే కాదన్నారు. ఆర్థిక వృద్ధికి కీలకమని వివరించారు. మహిళా సాధికారత కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యను ఈ సందర్భంగా మంత్రి వివరించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఐదేళ్లలో లక్ష మంది మహిళా కోటీశ్వరులను తయారు చేయడానికి ప్రభుత్వ చేయూతనిస్తుందన్నారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు, నైపుణ్యాభివృద్ధి అందజేస్తున్నట్టు వెల్లడించారు. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రం ఆధ్వర్యంలో మహిళా ఆంట్రప్రెన్యూర్‌ల కోసం తొలి ఇన్‌క్యూబేటర్ విహబ్ ను ఏర్పాటు చేశామన్నారు. టీ–ఐడీఈఏ, మహిళల నేతృత్వంలోని వ్యాపారాలకు ప్రత్యేక ప్రోత్సాహాలు అందిస్తున్నట్టు తెలిపారు. పాడి, వస్త్రాలు, ఆహార ప్రాసెసింగ్ వంటి రంగాలకు మద్దతిస్తున్నట్టు చెప్పారు. ఐటీ, సౌరశక్తి, లాజిస్టిక్స్ వంటి రంగాలలో మహిళలను ప్రోత్సహించడం చేస్తున్నట్టు వివరించారు. “దేశ వ్యాప్తంగా మహిళా ఆంట్రప్రెన్యూర్‌లకు సీఓడబ్ల్యూఈ మార్గదర్శకత్వం, ఇంకా మద్దతు అందిస్తుండడం అభినందనీయం. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మహిళల పాత్రను బలపరిచేందుకు, ఇంకా వారు రాష్ట్ర ఆర్థిక పురోగతికి నాయకత్వం వహించేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది” అని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

# వరంగల్ వాసులకు దశాబ్ద కాలం కోరిక నేరవేరింది

## మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్
## మా సీఎం రేవంతన్న కష్టం... వరంగల్ జిల్లా ప్రజల అదృష్టం ఇది.
## మంత్రి కొండా సురేఖ వెల్లడి.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 నగర నిజం :వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జిల్లా వాసులకు దశాబ్ద కాలం కోరిక నేరవేరిందని తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. ఇది తమ సీఎం రేవ%శీ%తన్న, ఉన్నతాధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు వరంగల్ జిల్లా ప్రజల అదృష్టమని ఆమె వ్యాఖ్యానించారు. వరంగల్ జిల్లా వాసులు గాల్లో తేలే వార్త ఇది అని పేర్కొన్నారు. ఓరుగల్లు వాసులు ఎళ్ల తరబడి ఎదురుచూస్తున్న కలను నెరవేర్చే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేగంగా అడుగులు వేసింది అన్నారు. మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చాక మంత్రి కొండా సురేఖ శుక్రవారం మీడియాకి ఒక ప్రకటన విడుదల చేశారు. మమునూరు ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం హర్షణీయం అన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ అంశంపై తీవ్రంగా చేసినట్టు చెప్పారు. మామునూరు విమానాశ్రయాన్ని అతి త్వరగా అందుబాటులోకి తీసుకురానున్నట్టు ఆమె వెల్లడించారు. ఈక్రమంలోనే.. మామునూరు ఎయిర్ పోర్టుకు సంబంధించిన భూసేకరణ విషయంలో తమ ప్రాంత ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున సహకారం అందించాలని చెప్పారు. మామునూరు ఎయిర్ పోర్టును అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రేవంత్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని కొనియాడారు. జిల్లా మంత్రిగా తాను జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి.. మామునూరు ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు సంబంధించిన భూసేకరణ నిమిత్తం స్థల పరిశీలన పలుమార్లు చేసినట్టు చెప్పారు. ఆ సందర్భంలో... గాడిపల్లి గుంటూరుపల్లి, నక్కలపల్లి గ్రామస్తులతో మంత్రి హోదాలో సమావేశమై విమానాశ్రయ ఏర్పాటుకు కావల్సిన 253 ఎకరాల భూసేకరణ నిమిత్తం రైతులతో సంప్రదింపులు జరిపినట్టు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే వరంగల్ జిల్లా మొత్తం పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యతోపాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

## గజ్వేల్ లో రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలు ప్రారంభం






గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఫిబ్రవరి, 28,(నగరనిజం): విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ ఐఓసి వద్ద రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలను జిల్లా అధ్యక్షులు నిమ్మ రంగారెడ్డితో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుండగా, గత ఏడాది కాలంలో వివిధ సందర్భాలలో క్రీడలను నిర్వహిస్తూ వారిలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తున్నట్లు స్పష్టం చేశారు. క్రీడలకు కులాలు, మతాలు, వర్గాలు, ప్రాంతాలు అంటూ ఏమి ఉండవని, ఎవరైనా నైపుణ్యతను చాటి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చని సూచించారు. ప్రస్తుతం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ జాతుతున్న క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారేనని గుర్తుచేస్తూ వారిని స్ఫూర్తిగా తీసుకొని క్రీడాకారులు, యువత, విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# వృద్ధురాలి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు



యాదాద్రి భువనగిరి జిల్లా/నగరనిజం: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2022లో చోటుచేసుకున్న ఓ హత్య కేసులో నిందితుడికి భువనగిరి గౌరవ సెషన్స్ కోర్టు జీవిత ఖైదు శిక్ష విధించింది.

### కేసు వివరాలు :

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన ఐటిపాముల రామాంజనేయులు (46), వృత్తి నేత కార్మికుడు, తన పరిచయం ఉన్న ఓవృద్ధురాలితో కలిసి మద్యం సేవించి, ఆమెపై దాడి చేసి గొంతుకోసి హత్య చేశాడు. మృతురాలి వద్ద ఉన్న బంగారు నగలను దోచుకునేందుకు ఈ హత్యను నిర్దాక్షిణ్యంగా అమలు చేశాడు.

### న్యాయస్థాన తీర్పు :

ఈ కేసు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో నమోదు కాగా, విచారణ అనంతరం నిందితుడు రామాంజనేయులును దోషిగా నిర్ధారించి, జీవితఖైదుతో పాటు రూ. 20,000 జరిమానా విధిస్తూ భువనగిరి సెషన్స్ కోర్టు న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు.

### పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు :

ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసరెడ్డి న్యాయస్థానంలో వాదనలు వినిపించగా, విచారణ అనంతరం కోర్టు నిందితుడికి కఠిన శిక్ష విధించింది. ఈ తీర్పుతో బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందని పోలీసులు పేర్కొన్నారు.

# జన హృదయ నేత కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని రోగులకు పండ్ల పంపిణీ



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 28 నగర నిజం కొత్తూరు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జన హృదయ నేత కడెంపల్లి శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకొని మైనారిటీ నాయకుడు ఎండీ లతీఫ్ సేవా కార్యక్రమం నిర్వహించారు. షాద్‌నగర్, నందిగామ, కొత్తూరు ప్రభుత్వ దవాఖానాల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎండీ లతీఫ్ మాట్లాడుతూ, “కడేంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలి” అని ఆకాంక్షించారు. అలాగే, ఆయన ప్రజా సేవకు చిరునామాగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దుర్గమ్మను దర్శించుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి



(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) ఫిబ్రవరి 28. మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మ దేవేందర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం ఏడుపాయల జాతర పురస్కరించుకొని వనదుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ వనదుర్గామాత ఆశీస్సులతో మెదక్ జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయా అర్చకులు ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం జాతరలో ప్రతి ఏటా మాదిరిగా గాజులు కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ లు బాల గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, పాపన్నపేట పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రెడ్డి,మాజీ ధర్మకర్తలు మనోహర్ దుర్గయ్య కిష్టయ్య, తాజా మాజీ సర్పంచ్ లు జగన్,గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, శ్రీనాథ్ రావు,బద్రి మల్లేశం,నవీన్ గౌడ్ నాయకులు వెంకటేశం, సాయిరెడ్డి,బాబా గౌడ్, సాయిరెడ్డి,కిష్టయ్య,కిష్టాగౌడ్, శంకర్ సెట్, శ్రీనివాస్,మల్లేష్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ఆర్యవైశ్య కుటుంబానికి వివాహ నిమిత్తం ఉప్పల ఫౌండేషన్ సహాయం





ఖమ్మం/నగరనిజం : ఉప్పల ఫౌండేషన్ తరపున ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ టూరిజం శాఖ చైర్మన్ శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా గారు పేద ఆర్యవైశ్య కుటుంబానికి వివాహ నిమిత్తం పుస్తెలు, మెట్టెలు, చీర అందజేశారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఖమ్మం జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు గారి సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహనరావు గారి అభ్యర్థన మేరకు ఉప్పల శ్రీనివాస్ గుప్తా గారు హైదరాబాదు నుండి వెంటనే పుస్తెలు, మెట్టెలు, చీర ఖమ్మం పంపించి, పెళ్లికూతురు కుటుంబానికి అందజేయించారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి దివాకర్ గుప్తా, రువెళ్ళ కాంతారావు, బచ్చు మురళీకృష్ణ, వేచ్ఛా హరిబాబు, ఆకులు సతీష్, ఆత్మకూరు వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు. పేద ఆర్యవైశ్య కుటుంబానికి తమ పెద్ద హృదయంతో వెంటనే స్పందించి సహాయం అందించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా గారికి నిర్వాహకులు, వివాహిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు

## గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం...







నగర నిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 28:వికారాబా ద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం లోని బషీరాబాద్ మండలం జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర దేవస్థానం జాతర మహోత్సవం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాలలో భాగంగాచివరి రోజైన శుక్రవారం కుస్తీ పోటీలు నిర్వహించారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా మహాశివరాత్రి పర్వదినాన ఈ కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలకు మహారాష్ట్ర, కర్ణాటక ,ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ తదితర రాష్ట్రాలకు చెందిన కుస్తీ వీరులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా కు చెందిన సిద్దుకి ఐదు తులాల వెండి కడియం, అదేవిధంగా రెండవ బహుమతిగా మహారాష్ట్ర లాతూర్ కు చెందిన సంతోష్ పాటిల్ కి ఐదు తులాల వెండి కడియంనుబషీరాబాద్ వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు అజయ్ ప్రసాద్, బషీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డిలు ప్రధానం చేశారు. గెలుపొందిన మరి కొంత మందికి నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈకార్యక్రమంలో బషీరాబాద్ తహసిల్దార్ వెంకటేష్, ఎస్సై శంకర్,వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు, కుస్తీ వీరులు, సద్భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం



# ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**పరీక్షలు జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి (163) %దీచీూా% సెక్షన్ అమలులో**
**జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు (30) సెంటర్లలో మొత్తం (6238) మంది విద్యార్థులు**
**మార్చ్ 5 నుంచి 23 వరకు పరీక్షలు**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



మెదక్ బ్యూరో/నగర నిజం:జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ నిర్వహించడానికి అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. తెలిపారు.శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లిఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో 163 %దీచీూా% సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అలాగే ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హత్యా కేసు నిందితులకు జీవిత ఖైదు

**జిల్లా ఎస్పీ కె .నారాయణ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 నగర నిజం: హత్య కేసు నిందితులకు జీవిత ఖైదు పడ్డదని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలియజేశారు.22.04.2018 సంవత్సరం లో ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా నేరం లోని ఏ1,ఏ3,ఏ4 మరియు ఏ6 నిందితులకు జీవిత ఖైదు మరియు ఒక్కొకరికి చొప్పున 1000 రూపాయల జరిమానా, నేరస్థులు ఒకవేళ 1000 రూపాయల జరిమానా కట్టకపోతే 4 నెలల సాధారణ జైలు శిక్ష విదిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ , సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి తెలిపినారు. అట్టి కేసుకు సంబందించిన వివరాలు క్రింది విదంగా ఉన్నాయి. తేది : 22.04.2018 రోజున ఉదయం 09.00 గంటలకు పెండ్యాల యాదమ్మ (ఫిర్యాదురాలు) భర్త పెండ్యాల శ్రీనివాస్ (మృతుడు) తన స్వంత గ్రామం మైలారంలో పొలం పనులు చూసుకొని వస్తానని తనకు తెలిసిన హరిదాస్ పల్లి గ్రామానికి చెందిన వినోద్ కుమార్ అనే వ్యక్తిని వెంట తీసుకొని వెళ్ళినాడు. పొలం పనులు చూసుకొని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ఉదయం 11.30 గంటలకు మైలారం గ్రామానికి చెందిన 7 మంది పాత కక్షలు మరియు రాజకీయ కక్షలు మనస్సులో పెట్టుకొని వేట కొడవలి,కర్రలతో వెంబడించి దాడి చేయగా పెండ్యాల శ్రీనివాస్ (మృతుడు)తలకు , మెడకు,చెవికి బలమైన గాయాలతో మృతి చెందాడు అని పెండ్యాల శ్రీనివాస్ (మృతుడు) ని కొడుతుండగా వినోద్ కుమార్ అక్కడి నుండి పారిపోయి పెండ్యాల యాదమ్మ (ఫిర్యాదురాలు)కు సమాచారం అందించినాడు అని ఫిర్యాదురాగ అప్పటి ధారూరు ఎస్హెచ్ఓ డి.రాజు, ఏఎస్ఐ కేసు నమోదు చేయగా ఐఓ అప్పటి ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.ఉపేందర్, అప్పటి వికారాబాద్ డిఎస్పి శిరిష రాఘవేందర్ ఇన్వెస్టిగేషన్ చేసి కోర్ట్ నందు అప్పటి వికారాబాద్ డిఎస్పి శిరీష రాఘవేందర్ ఛార్జ్ షీట్ ను సమర్పించగా వాదోపవాదనలు విన్న డిస్ట్రిక్ట్ %డ% సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం నాడు నిందితులు ఏ1)మదులపల్లి దాసు, ఏ3)మదులపల్లి ప్రశాంత్ కుమార్ , ఏ4)మదులపల్లి అరుణ్ కుమార్ మరియు ఏ6)మదులపల్లి భాస్కర్ లకు జీవిత ఖైదు మరియు ఒక్కొకరికి 1000 రూపాయల జరిమానా, నేరస్థులు ఒకవేళ 1000 రూపాయల జరిమానా కట్టకపోతే 4 నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపినారు.ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా స్పెషల్ పీపీ పి.సమరసింహ రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారులు అప్పటి వికారాబాద్ డీస్పీ శిరీష రాఘవేందర్, ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.ఉపేందర్, అప్పటి ధారూర్ ఎస్హెచ్ఓ ఏఎస్ఐ రాజు, ఇట్టి కేసు బ్రీఫింగ్ ఆఫీసర్లు అప్పటి ధారూరు ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ప్రస్తుత ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రఘురాములు, ప్రస్తుత ధారూర్ ఎస్హెచ్ఓ అనిత, సిడిఓలు షబ్బీర్ పాషా , జె .శంకర్, లైజనింగ్ ఆఫీసర్ బి.వీరన్న పనిచేయడం జరిగింది. ఇట్టి అధికారులకు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, అభినందించడం జరిగింది.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న

**జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.**






హైదరాబాద్ / నగర నిజం ఫిబ్రవరి 28 ప్రతినిధి (ఎర్రమను బాలరాజు) : తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు గాంధీ భవన్ లో నిర్వహించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర ఇన్చార్జిగా నియమించబడ్డ ఎఐసిసి జనరల్ సెక్రెటరీ మీనాక్షి నటరాజన్ కి ఆహ్వానం పలుకుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి తో కలిసి కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరైన. ఈ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య ఉద్దేశం స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ బలోపేతం ఐసీసీ ఇచ్చిన కార్యక్రమల నిర్వహణ మీద మరియు కుల గణన , ఎస్సీ వర్గీకరణ , భవిష్యత్తు కార్యచరణ మీద పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యవర్గ సభ్యులు మరియు , మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి







షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 28 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ..నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ నియోజకవర్గ అభివృద్ధిలో పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్ సోమ్లా నాయక్, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ గౌడ్, కొత్తూరు మాజీ ఎంపిటిసి మాదారం అనురాధ కృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ మాధవి రవి, బిఆర్ఎస్ నాయకులు శివ చారి, మొర జనార్దన్ రెడ్డి, పేపర్ యాదయ్య గౌడ్, వీరమోని శ్రీను, రవి నాయక్, సుధీర్, బాలు నాయక్, సౌత్ ఇండియన్ అసిస్టెంట్ మేనేజర్ సురేష్ బాబు, సాగర్, ఫోటోగ్రాఫర్ కోత్తూరు మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, పులిమామిడి శ్రీశైలం గౌడ్,అనిల్, నాగేష్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు శంషాబాద్ లో బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో రక్తదాన శిబిరం - బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్ రావు

**కార్తీక్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం**
**రక్తదాన శిబిరంలో పాల్గొనాలని కార్యకర్తలకు మోహన్ రావు పిలుపు**





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 28(నగరనిజం ప్రతినిధి):బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం నాడు శంషాబాద్ లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు ప్రకటించారు. శనివారం ఉదయం 9 గంటలకు శంషాబాద్ హుడా కాలనీ సమీపం లోని బీఆర్ఎస్ జిల్లా కేంద్ర కార్యాలయంలో తలపెట్టిన రక్తదాన శిబిరానికి కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన వెల్లడించారు. జనహృదయనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తలపెట్టిన రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని మంచర్ల మోహన్ రావు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం 9 గంటలకల్లా శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండలంలోని పార్టీ నేతలు, కార్యకర్తలు అంతా బీఆర్ఎస్ జిల్లా కేంద్ర కార్యాలయానికి తరలిరావాలని మోహన్ రావు పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ రక్తదాన శిబిరం కొనసాగుతుందని మంచర్ల మోహన్ రావు ప్రకటించారు.

# కన్నుల పండగల సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ 61వ వార్షికోత్సవం

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ సీఐ**
**ఇల్లే విద్యార్థులకు మొదటి పాఠశాల**
**చదువుతోపాటు సోషల్ రెస్పాన్సిబిలిటీ నేర్పించండి**
**టీవీ ఫోన్లతో ఏకాగ్రత లోపిస్తుంది**
**వినటంతో ఏకాగ్రతతో పాటు జనరల్ నాలెడ్జ్ బిల్డ్ అవుతుంది**
**అలరించిన విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**
**పిల్లలను క్రమశిక్షణలో పెట్టే బాధ్యత తల్లిదండ్రులదే**
**వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శివచంద్ర**













వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 నగరనిజం : కన్నుల పండుగల సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ 61వ వార్షికోత్సవంను శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. వికారాబాద్ జిల్లా మున్సిపల్ కేంద్రంలోని సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ 61 వార్షికోత్సవాన్ని ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి నేపథ్యంలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ సీఐ శివచంద్ర పాల్గొన్నారు. స్పెషల్ గెస్ట్ గా నిర్మల్ కుమార్ అలుమని డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా శంషాబాద్ వారు పాల్గొన్నారు. గెస్ట్ ఆఫ్ హానర్స్ గా రెవరెండ్ డానియల్ భాస్కర్, రెవరెండ్ బి అన్నమ్మ, సెయింట్ జూడ్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ పద్మ, సెయింట్ జూడ్స్ ఇన్చార్జి బీఈడీ, డిఈడీ ప్రిన్సిపల్ జేస్సీ జోసెఫ్, ఇన్విటెస్ గా సిస్టర్ జి. ట్రెసిలిన గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించే 61వ వార్షికోత్సవ వేడుకలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు సమాజం పై సాంఘిక బాధ్యత కలిగి ఉండేలా విద్యార్థులను తయారు చేయాలని తెలిపారు. ప్రస్తుత తరుణంలో పిల్లలకు ప్రతి విషయం టీవీ ఫోన్లో ఐపాడ్లు ఇచ్చి నేర్పించడంతో పిల్లలకు ఏకాగ్రత లోపిస్తుందని ఆయన అన్నారు. ప్రతి విషయము తెలుసుకోవాలన్న సాంఘిక మాధ్యమాలపై ఆధారపడవలసి వస్తుందని గుర్తు చేసుకునే కెపాసిటీ తగ్గుతుంది అన్నారు. పిల్లలకు ఓపికగా తల్లిదండ్రులు ప్రతి విషయాన్ని వినడం నేర్పించాలని దీంతో ఏకాగ్రత పెరిగి ప్రతి విషయంపై నాలెడ్జి నిర్మాణం అవుతుందని అన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు ఉదయం సరైన సమయానికి లేపే అలవాటు నేర్పాలని దాంతోనే సరైన క్రమశిక్షణ అలవాటు పడుతుందని అన్నారు. విద్యార్థులకు మంచి ఆహారం అందించడం కూడా మంచి ఆరోగ్యానికి ఏకాగ్రతకు సహకరిస్తుందని దాంతో మెరుగైన విద్యార్థులుగా తయారు చేయవచ్చని ఆయన అన్నారు. పిల్లలను ఉన్నత శిఖరాలకు చేర్చాలన్న ఉన్నత స్థానంలో ఉంచాలన్న ఆలోచన మొదట తల్లిదండ్రులకు రావాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ఫోన్లో పై మక్కువ తగ్గించి ఆటలపై చదువుపై ఆసక్తి కలిగించే మాటలు నేర్పించాలన్నారు. పిల్లలు ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే తల్లిదండ్రుల సంపాదనలో కొంత భాగం విద్యార్థుల చదువు కోసం కేటాయించాలని అన్నారు. గొంగళి పురుగు దాని రూపాంతరం చందే సమయంలో చూసుకున్నట్లయితే వారి పెరుగుదలను పెంపొందించే స్థిరమైన మార్గదర్శక శక్తిగా ఉండటం ద్వారా తల్లిదండ్రులు వారి పిల్లల పరివర్తనకు మద్దతు ఇవ్వగలరని అన్నారు. ఉత్సాహకత, అన్వేషణ, స్థితిస్థాపకతను పెంపొందించే వాతావరణాన్ని సృష్టించడం ద్వారా తల్లిదండ్రులు తమ బిడ్డను అందమైన చీతకొకచిలుకగా తయారు చేయవచ్చని ఆయన గుర్తు చేశారు. చిన్నతనం నుంచే విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని అలాంటప్పుడే రానున్న రోజులలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆయన స్పష్టం చేశారు. విద్యతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు క్రీడలలో కూడా పాల్గొనేలా ప్రోత్సహించాలని చిన్నారుల ప్రతిభను ముందే గుర్తించాలని అన్నారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని విద్యార్థులకు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.





# చేగురు ఉమ్మడి గ్రామం భ్రమరాంబిక మల్లికార్జున కళ్యాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాక




షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 28 నగర నిజం నందిగామ మండల చేగురు ఉమ్మడి గ్రామం వెంకమ్మగూడ గ్రామపంచాయతీ పరిధిలోని మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా నేడు భ్రమరాంబిక మల్లికార్జున కళ్యాణ మహోత్సవానికి షాద్నగర్ ఎమ్మెల్యే పీర్లపల్లి శంకర్ మీడియా ప్రకటన తెలిపిన నందిగామజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం - చిటికెల వెంకటయ్య

# ఎన్నికలు జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీ ఖాతాలో పడడం ఖాయమన్న వెంకటయ్య



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 28(నగరనిజం ప్రతినిధి):తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ ఢంకా మోగించడం ఖాయమని ఆ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీని చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీ స్థానాలకు రెండు రోజుల క్రితం జరిగిన ఎన్నికల్లో ఓటర్లు భారతీయ జనతా పార్టీకి మద్దతుగా నిలిచారని చిటికెల వెంకటయ్య అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో 10 ఏళ్ల కేసీఆర్ పాలన, ఏడాది కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని చిటికెల వెంకటయ్య అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కోసం ప్రజలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడ్డాక దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ అన్ని రాష్ట్రాల్లో బలపడిందని చిటికెల వెంకటయ్య గుర్తు చేశారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా సరే భారతీయ జనతా పార్టీకి మద్దతుగా ప్రజలు ఓటు వేసి గెలిపిస్తున్నారని చిటికెల వెంకటయ్య గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సైతం ప్రజలు భారతీయ జనతా పార్టీ సారథ్యంలో డబ్బులు ఇంజన్ సర్కార్ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని చిటికెల వెంకటయ్య అభిప్రాయపడ్డారు. ఇటీవల మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ప్రజలు భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడం ఖాయమని చిటికెల వెంకటయ్య ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సరే ప్రజలు భారతీయ జనతా పార్టీకి మద్దతుగా ఓటు వేయడం ఖాయమని ఆయన విశ్వాసం ప్రకటించారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. అటు గులాబీ పార్టీ, ఇటు కాంగ్రెస్ పార్టీ పాలనపై ప్రజలకు విశ్వాసం పోయిందన్నారు. ఎన్నికలు జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం ఖాయమని చిటికెల వెంకటయ్య విశ్వాసం ప్రకటించారు.

# విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి

**సైన్స్ టెక్నాలజీపై అవగాహన పెంపొందించుకోవాలి**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాధిక**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విజ్ఞాన శాస్త్ర దినోత్సవం**




ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 28 ( నగరనిజం ) : విద్యార్థులు పరిశోధన పట్ల ఆసక్తిని పెంచుకొని, నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక తెలిపారు. ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్రం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం, వృక్షశాస్త్ర విభాగాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ' సైన్స్ ఎగ్జిబిషన్ ' బాగా ఆకట్టుకుంది. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిధ ప్రాజెక్టులను సవివరంగా తెలియజేసి అందరిని ఆకట్టుకున్నారు. తరువాత వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులతో క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రాధిక మాట్లాడుతూ... ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న తేదీని పురస్కరించుకుని భారత ప్రభుత్వం జాతీయ విజ్ఞాన దినోత్సవం ఏర్పాటు చేసిందని, అందువలన విద్యార్థులు అందరూ పరిశోధన పట్ల ఆసక్తిని పెంచుకొని నూతన ఆవిష్కరణ చేయాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సును పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ప్రత్యేకంగా మహిళా విద్యార్థులకు గత నెల రోజులుగా కళాశాల విద్య కమిషనర్ గారి ద్వారా ఏర్పాటు చేయబడిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సును మహిళా విద్యార్థినులకు ప్రత్యేకంగా డెల్ కంపెనీ వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నామని, తాము నేర్చుకున్న కోర్సు వివరాలను మరియు అనుభవాలను వివరించారు. కోర్స్ కోఆర్డినేటర్ శ్రీ సంజీవకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో టిఎస్ కేసి కో ఆర్డినేటర్ జి.హుదయరాజు, టిఎస్ కేసి మెంటార్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె సురేష్, అధ్యాపకులు ఆర్. కృష్ణ, డాక్టర్ డివి రావు, డాక్టర్ సురేఖ, డాక్టర్ రచన, శ్రీకృష్ణ, డాక్టర్ వీరారెడ్డి, నరేందర్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వేసవిలో మంచినీటి సమస్య లేకుండా సరఫరా చేయాలి

**అధికారులను ఆదేశించిన మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి**




మహేశ్వరం ఫిబ్రవరి 28 (నగరనిజం) :వేసవికాలంలో ఎండలను దృష్టిలో పెట్టుకొని మంచినీటికి ఇబ్బంది లేకుండా సరఫరా చేయాలని మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆమె అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత గల ప్రతి కుటుంబానికి పార్టీలకతీతంగా పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. వ్యవసాయానికి సంబంధించిన రైతుబంధు ద్వారా 10 సంవత్సరాలలో ఎంతమందికి డబ్బులు పడ్డాయో రైతు భరోసా ద్వారా ఎంత మందికి డబ్బులు పడ్డాయో అధికారులను ఆమె వివరాలు అడిగారు. మండలంలో పెద్దమ్మ తండా తుప్పరకుర్తు గ్రామాలలో మాత్రమే రైతు భరోసా అమలైందని అధికారులు వివరించారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి ప్రతి గ్రామపంచాయతీలో పని కల్పించడానికి అవకాశం ఉన్న భూమిలను గుర్తించి అవకాశాలేని గ్రామాల్లో ప్రైవేటు వెంచర్లను పనిచేయడానికి రోడ్లకు ఇరువైపులా గుంతలు కార్యక్రమానికి ప్రభుత్వానికి ప్రపోజల్ పంపాలని ఆమె తెలిపారు. హిందూ ముస్లిం క్రిస్టియన్ ఏ పండుగనైనా సరే నీటి సమస్య లేకుండా చూడాలని ఎక్కడైనా నీటి సమస్య ఎదురైతే స్థానిక ఎంపీడీవోకు సమాచారం అందించాలని గ్రామపంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. పంచాయతీ సెక్రెటరీలు అందరూ యువకులు బాగా పనిచేస్తే వారికి అండగా ఉంటానని ఆమె సెక్రటరీలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో శైలజ రెడ్డి మిషన్ భగీరథ అధికారి జగన్మోహన్ రెడ్డి మంచే పాండు యాదవ్, దేవరంపల్లి వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు శంషాబాద్ లో పవర్ కట్ - ఏఈ షేక్ బాషా-

**ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ కోతలు**

**సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా పవర్ కట్**




రాజేంద్రనగర్, ఫిబ్రవరి 28(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం (నేడు) పలు ప్రాంతాల్లో విద్యుత్ కోతలు అమలులో ఉంటాయని ఏఈ షేక్ బాషా ప్రకటించారు. శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కరెంటు కోతలు విధించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. శంషాబాద్ విద్యుత్ సబ్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధురానగర్ కాలనీ, ఎమ్మార్వో ఆఫీస్ ఏరియా, నక్షత్ర విల్లాస్, ఆర్బి నగర్, సీఎస్ కే కాలనీ, రాఘవేంద్ర కాలనీ, శ్రీ బాలాజీ టౌన్షిప్, రాల్లగూడ, ప్రకాష్ నగర్, యాదవ్స్ కాలనీ, పోర్టు గ్రాండ్, కొత్వాల్ గూడ, శ్రీనివాస కాలనీ, ఆదర్శనగర్, రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఏరియాలో శనివారం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ షేక్ బాషా తెలిపారు. సబ్ స్టేషన్ లో మరమత్తుల కారణంగా పవర్ కట్ విధిస్తున్నట్లు, అందువల్ల ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# టీయూడబ్ల్యూజే -ఐజేయూ సభ్యత్వ నమోదు ప్రారంభం త్వరలో జిల్లా మహాసభలు.

**యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు**



మొయినాబాద్ ఫిబ్రవరి 28 (నగర నిజం )రంగారెడ్డి జిల్లాలో టీయూడబ్ల్యూజే -ఐజేయూ బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా యూనియన్ కార్యవర్గ సమావేశం తొండుర్ లోని శ్రీరస్థు బ్యాంకెట్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 3 వ తేదీ వరకు జిల్లాలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన తర్వాత జిల్లా మహాసభలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ మహాసభల సందర్భంగా జిల్లాలో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయా నియోజకవర్గాలకు జిల్లా కమిటీ బాధ్యులు, ఆయా ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు ఇంచార్జ్ లుగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. జిల్లా బాధ్యులు సమిష్టిగా కృషి చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యునియాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మాఫీసిల్ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ జాతీయ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలీమ్ పాషా, సత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు కటకం సుభాష్, ప్రసాద్, సంయుక్త కార్యదర్శులు జగన్ గౌడ్, రాజేష్,కోశాధికారి సంరెడ్డి శశిపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాండు, వెగ్గలం శ్యామ్, బద్ధుల మల్లేష్ యాదవ్, దర్శనం జంగయ్య, రచ్చ శేఖర్, ఆవంచ సురేందర్, పాల్గొన్నారు.



**ఐఐటీఏ మొయినబాద్ లో 24వ బ్యాచ్ పాస్సింగ్ ఔట్ పెరేడ్**

# వివిఐపీ ల భద్రతలో జగిలాలు వాటి పాత్ర గణనీయంగా ఉపయోగపడుతుంది

**తెలంగాణ ఇంటిలిజెన్స్ డిజి .బి.శివధర్ రెడ్డి**






మొయినాబాద్ ఫిబ్రవరి 28( నగర నిజం )మండల కేంద్రం లో గల ఐఐటీఏ మొయినబాద్ లో 24వ బ్యాచ్ పాస్సింగ్ ఔట్ పెరేడ్ నిర్వహించారుఈ కార్యమనికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఇంటిలిజెన్స్ డిజి బి.శివధర్ రెడ్డి పాల్గొన్నారువివిఐపీ ల భద్రతలో జగిలాలు వాటి పాత్ర గణనీయంగా ఉపయోగపడుతుంది అన్నారు, అన్ని రకాల ట్రైనింగ్ పూర్తి చేసికొని 24 వ బ్యాచ్ లో 72 జగిలాలు రక్షణ బాధ్యతలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాయి మొయినబాద్ లో ఉన్న ఈ ఐఐటిఏ అన్ని వసతులతో మెరుగైన శిక్షణ కేంద్రంగా దేశంలోనే అగ్రగామిగా ఉన్నది, మన రాష్టం జగిలాలకే కాకుండా అన్ని రాష్ట్రాల జగిలాలకు ఇక్కడ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# జర్నలిస్ట్ కార్పోరేషన్ ఏర్పాటుకై మార్చి 16న చలో హైదరాబాద్.

**దళిత జర్నలిస్ట్ ఫోరం, మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి.**
**దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్.**



నగర నిజం,హైదరాబాద్, ఫిబ్రవరి 28 జర్నలిస్టులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ తోపాటు జర్నలిస్టు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మార్చి 16న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ, దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లా సంతోష్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ కోఠి లో గల బీసీ సాధికారిత భవన్లో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో వారు మాట్లాడారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ సంఘాల ఆధ్వర్యంలో జాయింట్ యాక్షన్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద మహాధర్నాను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డు లు, హెల్త్ కార్డులు,ఇంటి స్థలాలు సమస్యలతో పాటు దాడులు, హత్యలకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైందని జర్నలిస్టుల సంఘాలు భావిస్తున్నాయన్నారు. చిన్న పత్రికలు, వార, మాస, పక్ష పత్రికల కోసం ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి ఆర్థిక అభివృద్ధి కోసం చర్యలను, రూట్ మ్యాప్ ను ప్రకటించకపోవడం విచారించదగ్గ విషయమన్నారు . ఈ సమావేశంలో దళిత జర్నలిస్టు ఫోరం గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్, ఆయా జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు తక్కల్లపల్లి రాజేందర్, కోళ్ల శివ, కాటేపాగ హుస్సేన్, మైలారపు ప్రేమ్, బొల్లెపాక రాజేష్, అంకగళ్ల కరుణాకర్, సుక్క అశోక్, సుంచు లింగయ్య, కడియం నాగయ్య, పెద్దింటి శ్రీనివాస్, మంచాల అనిల్, స్వామి, శివ, నరసింహ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అమర జ్యోతి ర్యాలీని జయప్రదం చేద్దాం.

**మాదిగ అనుబంధ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ నిర్ణయం.**

**మోత్కుపల్లి నరసింహ మాజీ మంత్రివర్యులు**



నగర నిజం, హైదరాబాద్, ఫిబ్రవరి 28:మాదిగ అమరవీరుల జ్యోతి ర్యాలీని, జయప్రదం చేయాలని, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహ అన్నారు. శుక్రవారం టూరిజం ప్లాజా హొటల్లో నిర్వహించిన మాదిగ, మాదిగ అనుబంధ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ముఖ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి నరసింహ మాట్లాడుతూ... రేపు ఉదయం 11 గంటలకు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ ఉంటుందని, సాయంకాలం 5 గంటలకు హాబిడ్స్ పొన్నాల సురేందర్ మాదిగ విగ్రహం నుండి, బషీర్ బాగ్ డా: బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు మాదిగ అమరవీరులను స్మరించుకుంటూ, అమర జ్యోతి ర్యాలీ ఉంటుందని, మాదిగ, మాదిగ ఉపకులాల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ర్యాలీ కార్యక్రమంలో మాదిగ ప్రజాప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ మాదిగ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ రకాల ఫలములతో శ్రీ భ్రమరాంబిక అమ్మవారి అలంకరణ





నాగోల్/నగర నిజం : నాగోల్ పరిధి మమత నగర్ కాలనీ బసవేశ్వర కాలనీలోని శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో రాజ్యలక్ష్మి, అక్కమహా దేవి మహిళా మనులు, వివిధ కాలనీల మహిళలు, శ్రీ శ్రీశైల మల్లికార్జున సమాజోత్తన ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రకాల ఫలములతో శ్రీ భ్రమరాంబిక అమ్మ వారని అలంకరించి, తీర్థ ప్రసాదాలు సమర్పించి, అమ్మవారి పారాయణం ఎంతో భక్తిశ్రద్ధలతో జరిపారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, వివిధ కాలనీల మహిళలు వచ్చి ఈ భక్తిశ్రద్ధలతో తీర్థ ప్రసాదాలు తీసుకొని ఆశీర్వాచనాలు తీసుకొని వెళ్లారు.

# కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**పరమ శివుడి దయతో ప్రజలంతా సుఖంగా వర్ధిల్లాలి**
**శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ జెడ్పీ చైర్ పర్సన్**



మహేశ్వరం ఫిబ్రవరి 28 (నగరనిజం) :ఆ పరమశివుని దయతో ప్రజలంతా రాష్ట్రంలో సుఖశాంతులతో వర్ధిల్లాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ డాక్టర్ అనిత రెడ్డి కోరుకున్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో కొలువైన శ్రీ శివగంగ రాజరాజేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సతీమణి విజయలక్ష్మితో కలిసి ఆమె స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ పండితులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండేలా కోరుకున్నట్లు వారు వెల్లడించారు. స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందని వారు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్ వారిని ఘనంగా సత్కరించి మెమెంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వత్తుల రఘుపతి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నర్సింహ్మ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బంగరిగళ్ల లాజర్, దేవేందర్ నాయక్, కాకి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

రంగారెడ్డి జిల్లా/నగర నిజం : మార్చి 5వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఇంటర్మీడియట్ పరీక్షలపై, జిల్లా కలెక్టర్ల తో, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నుండి డిఆర్ఓ సంగీత మాట్లాడుతూ మార్చి 5వ తేదీ నుండి ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 185 పరీక్షా కేంద్రాల ద్వారా 77,863 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 69,348 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 31 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్, పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసి వేసేలా చర్యలు చేపడతామని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపేలా, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేసి సిబ్బంది కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, చేవెళ్ళ ఆర్డీఓ చంద్రకళ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, రాచకొండ, సైబరాబాద్ పోలీస్ అధికారులు, పోస్టల్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, మెడికల్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీస్ విభాగంలోని ఐదుగురు పదవీ విరమణ పొందిన అధికారులకు ఘనంగా వీడ్కోలు సభ



సైబరాబాద్ /ఫిబ్రవరి 28, 2025: సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కాన్ఫరెన్స్ హాల్లో ఐదుగురు పదవీ విరమణ పొందిన అధికారులకు ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ వేడుకకు ఎక్సిక్యూటివ్ వింగ్ డీసీపీ ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా, డీసీపీ ప్రసాద్ పదవీ విరమణ పొందిన అధికారులకు వారి పెన్షన్ పత్రాలను అందజేసి, వారి విశిష్ట సేవలను కొనియాడారు. వారు పోలీస్ విభాగంలో చేసిన కృషి, నిబద్ధత, మరియు శ్రమ పోలీస్ శాఖ అభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డాయని ప్రశంసించారు. అలాగే, రిటైర్మెంట్ అనంతరం కుటుంబంతో సమయం గడపడం, హాబీలను అభివృద్ధి చేసుకోవడం, మరియు సమాజ సేవలో పాల్గొనడం ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలని వారికి సలహా ఇచ్చారు. ఈ వీడ్కోలు సభ మరింత హృదయపూర్వకంగా మారింది, ఎందుకంటే పదవీ విరమణ పొందిన అధికారులతో పాటు వారి కుటుంబ సభ్యులు, సహచర అధికారులు కూడా హాజరై వారిని సన్మానించారు. ఈ కార్యక్రమానికి రోడ్డు భద్రత డీసీపీ ఎల్.సీ. నాయక్, మహిళా , పిల్లల భద్రతా విభాగం డీసీపీ స్రుజనా కర్ణం, (అడ్మిన్) ఏడీసీపీ రవి చందన్, హెడ్క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సీఏఓ (అడ్మిన్) గీత, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, మరియు ఏఎస్ఐ కోఆపరేటివ్ సొసైటీ ఇంచార్జ్ జి. మల్లేశం తదితర అధికారులు హాజరై పదవీ విరమణ పొందిన అధికారులకు తమ కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# Grand Science Exhibition at Sri Chaitanya High School





Vanasthalipuram, February 28 (nn web news) : On the occasion of C.V. Raman National Science Day celebrations, a grand Science Expo was organized at Sri Chaitanya High School, Vanasthalipuram branch. The event was inaugurated by lighting the lamp by chief guests AGM T. Satish from Dilsukhnagar Zone, Dr. William, R.I. Venkat Reddy, Academic Coordinator Jitender, Primary Academic Coordinator Kameshwari, and Pre-Primary Academic Coordinator Preeti.Students showcased their creativity by presenting various science-related projects. Their experiments and innovations captivated everyone's attention. The chief guests observed the students' presentations and appreciated their efforts. On this occasion, AGM T. Satish praised the students' creativity, stating, "C.V. Raman stands as a guiding star in the world of Indian science. His research has elevated India's reputation globally. Students have the potential to become great scientists in the future." He also commended Sri Chaitanya Educational Institutions for effectively shaping students' abilities.

School Principal Srinivas emphasized, "In the modern world, knowledge is indispensable. It is a matter of pride that C.V. Raman was the first Indian to receive the Nobel Prize in Physics. Recognizing him as a scientist who showcased Indian talent on an international level is essential." He further noted that students displayed their innate talent through scientific models, which contribute to their overall growth. He highlighted that such programs nurture research-oriented thinking among students and aid in expanding their knowledge.

The organizers expressed gratitude to teachers, students, and parents for their cooperation in making the Science Fair a grand success. Later, students who showcased exceptional talent were awarded prizes. The event was attended by D. Mahesh, A.O. Mallesh, C. Batch Incharge Ramesh, Primary Incharge Sravanthi, Pre-Primary Incharge Durga, along with teachers, students, and parents, making the program a resounding success.